మనం

అనంతపురం/శ్రీ సత్యసాయి జిల్లా

మంగళవారం - 3 - నవంబర్ - 2026 : పేజీలు 12

మహిళలు, బాలల భద్రత విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యం



- రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు అన్ని 'రెడ్‌బుక్ 'రాజ్యాంగమే
- రాప్తాడు నియోజకవర్గం లో ఇలాంటి ఘటనలు జరగడం ఇది తొమ్మిదో సారి
- బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షల పరహారం అందించాలి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి డిమాండ్

మిగతా 2లో

కూటమి అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



డి హీరేహాళ్ నవంబర్ 2 మనంన్యూస్:

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు అవకాశం ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుఅన్నారు. వైకాపా అభ్యర్థులు గెలిస్తే అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డంకులు సృష్టించే ప్రమాదం ఉందని, ఆ పార్టీ నాయకులు అభివృద్ధి నిరోధక శక్తులుగా మారుతారని విమర్శించారు. డి హీరేహాళ్ మండలం పూలకుర్తి, జాజరకల్లు, మడేన హళ్లి, ఓబుళాపురం గ్రామాల్లో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే

మిగతా 2లో



గుంతకల్లులో 'గుమ్మనూరు' మార్క్: ఏకగ్రీవాల ప్రభంజనంతో

టీడీపీలో కొత్త 'జోష్'



- రాష్ట్రంలోనే రికార్డు స్థాయి ఏకగ్రీవాలు:గుంతకల్లులో కొత్త చరిత్ర!
- గుంతకల్లు, గుత్తి, పామిడి మండలాల్లో క్లీన్ స్వీప్.. తిరుగులేని గుమ్మనూరు పట్టు!
- గుత్తి మున్సిపాలిటీలో ఏకగ్రీవాల హోరు.. 32 వార్డుల్లో 24 ఏకగ్రీవం!
- కొడుకు ఈశ్వర్ పొలిటికల్ ఎంట్రీకి గుమ్మనూరు జయరామ్ మాస్టర్ ప్లాన్!
- ఏకగ్రీవాల ప్రభంజనంతో టీడీపీ శ్రేణుల్లో నయా 'జోష్'!
- రాబోయే పంచాయతీ పోరులోనూ 'గుమ్మనూరు' మార్క్ రిపీట్ అవుతుందా?
- గుంతకల్లు రాజకీయంలో కొత్త 'పవర్ సెంటర్'గా మారిన గుమ్మనూరు కుటుంబం!

మిగతా 2లో

(తలారి వెంకటనారాయణ, కలెక్టరేట్, అనంతపురం)

అనంతపురం, కలెక్టరేట్ నవంబర్ 02 మనం న్యూస్ :

ఆలూరునుంచి గుంతకల్లుకు మారి..స్వల్పవ్యవధిలోనే తనదైన వ్యూహాత్మక రాజకీయంతో వైఎస్సార్సీపీ మాజీ మంత్రి, ప్రస్తుత టీడీపీ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ గుంతకల్లు నియోజకవర్గంలో తన మార్కును స్పష్టంగా నిరూపించుకుంటున్నారు. 2019లో ఆలూరు ఎమ్మెల్యేగా గెలిచిన జయరామ్, ఆ తర్వాత టీడీపీ తీర్థం పుచ్చుకుని గుంతకల్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఇప్పుడు అదే తరహా వ్యూహాత్మక ఎత్తుగడలతో తన కుమారుడు గుమ్మనూరు ఈశ్వర్ రాజకీయ భవిష్యత్తును



కొత్త ఓటర్లకు ఓటు వేసే విధానం తెలియజేయండి



- అభివృద్ధి, అందించిన సంక్షేమాన్ని చూసి ఓటు వేయండి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రజలకు విజ్ఞప్తి
- కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల్లో విస్తృతంగా ప్రచారం
- ప్రచారంలో పాల్గొన్న ఎంపీ పార్థసారథి
- సూపర్ సిక్స్‌తో పాటు పరిశ్రమలు తీసుకొచ్చామన్న ఎంపీ పార్థసారథి

చెన్నేకొత్తపల్లి నవంబర్ 2 మనం న్యూస్ :

కూటమి ప్రభుత్వం రెండున్నరేళ్లలో చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయాలని చెన్నేకొత్తపల్లి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం సోమవారము ముమ్మరంగా సాగింది. కనగానపల్లి మండలంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో హిందూపురం ఎంపీ పార్థసారథి పాల్గొన్నారు. కోనాపురం, కనగానపల్లి గ్రామాలతో పాటు చెన్నేకొత్తపల్లిమండలం ముష్టికోవెల, న్యామద్దల, వెంకటంపల్లి, చెన్నేకొత్తపల్లి గ్రామాల్లో టీడీపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా భారీ ర్యాలీలు, రోడ్ షోలు నిర్వహించారు. చెన్నేకొత్తపల్లి మండలం సుబ్బరాయునిపల్లి నుంచి ముష్టికోవెల గ్రామం వరకు రోడ్డుపై

మిగతా 2లో



ఆత్మకూరులో కేంద్ర కరువు బృందం పర్యటన



- ఖరీఫ్ పంటలపై రైతులతో ఆరా
- పశుగ్రాసం కొరత ఉందని పాడి రైతులు ఏ కరువు
- కరువు బృందం అధికారులు రైతులతో ముఖాముఖి

ఆత్మకూరు నవంబర్ 2 మనంన్యూస్ :

మండలకేంద్రం ఆత్మకూరు పంపనూరు గ్రామాలలో సోమవారం కేంద్ర కరువు బృందం అధికారులు వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి చిన్మయి గోట్ మారే టీం లీడర్ సభ్యులుగా మహేల నోబిస్ జాతీయ పంట అంచనా కేంద్రం సహాయ సంచాలకులు ప్రభా కాంతి గ్రామీణ శాఖ అందరు సెక్రటరీ వినోద్ సమంత వ్యవసాయ విభాగం డిప్యూటీ డైరెక్టర్ పంకజ్ పహాడియా ఆంధ్ర ప్రదేశ్ పర్యవేక్షణ మూల్యాంకన డైరెక్టరేట్ డైరెక్టర్ ఎన్వి సతీష్ చీమకుర్తి రాష్ట్ర నోడల్ అధికారివ్యవసాయ డైరెక్టర్ మనజీర్ జిలానిసమూన్‌తో పాటు అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్‌తో కలిసి పర్యటించారు మొదటగా పంపనూరుగ్రామంలోకరువుతో దెబ్బతిన్న ఆముదం గింజల పంట కందిపప్పు పెసరపప్పు పంటల క్షేత్ర సందర్శన

మిగతా 2లో





మహిళలు, బాలల భద్రత విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యం

అనంతపురం, నవంబర్ 02 మనం బ్యూరో : రాప్తాడులో పాఠశాల విద్యార్థినిపై జరిగిన దాడి ఘటనను మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డితో కలిసి బెంగళూరులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని పరామర్శించారు.సోమవారం బాధితురాలిని పరామర్శించిన అనంతరం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ, బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రతి మూలన మద్యం, గంజాయి సులభంగా అందుబాటులో ఉండటమే ఇలాంటి హేయమైన ఘటనలకు కారణమని ఆయన అన్నారు.దాడికి పాల్పడిన వ్యక్తి ఎలక్ట్రిక్ రంపంతో జెడ్పీ హైస్కూల్‌లోకి ప్రవేశించి విద్యార్థినిపై దాడి చేయగలిగాడంటే, ప్రభుత్వం బాధ్యత వహించి బాధిత కుటుంబానికి తగిన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.మహిళలు, బాలల భద్రత విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని విమర్శించారు. గాయపడిన విద్యార్థిని మేనమామ వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అని పేర్కొన్న జగన్, రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలన్నీ 'రెడ్‌బుక్ రాజ్యాంగం' ప్రకారమే సాగుతున్నాయని ఆరోపించారు. రాప్తాడు నియోజకవర్గంలో ఇలాంటి ఘటన జరగడం ఇది తొమ్మిదోసారి అని తెలిపారు.ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితురాలికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వైఎస్ జగన్ భరోసా ఇచ్చారు. ఆమె శస్త్రచికిత్సను తట్టుకుని ప్రస్తుతం కోలుకుంటోందని వైద్యులు తెలిపినట్లు పేర్కొన్నారు.బాధితురాలికి ప్రభుత్వం పరిహారం అందించడంలో విఫలమైతే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ అంశాన్ని చేపట్టి, నెల రోజుల్లోనే సమస్యను పరిష్కరిస్తామని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పష్టం చేశారు.రాప్తాడు బాధితురాలిని పరామర్శించిన సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తో పాటు మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ , రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి , మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ పాల్గొన్నారు



ఆత్మకూరులో కేంద్ర కరువు బృందం పర్యటన

అక్కడే రైతు సేవా కేంద్రం వద్ద రైతులతో మాట్లాడారు కూలీల సమస్యలను తెలుసుకున్నారు అంగనవాడి కేంద్రం సందర్శించి పరిస్థితులు ఆరాధించారు అనంతరం ఆత్మకూరులోని పి యాలేరు సొసైటీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు రైతులతో ముఖాముఖి మాట్లాడారు ఈ సందర్భంగా పాడి రైతులు మాట్లాడుతూ వర్షాలు లేక పశుగ్రాసం కొరత అధికంగా ఉంది కొనాలంటే ధరలు బగ్గుమంటున్నాయని ఆవేదన చెందారు వరిగడ్డి కట్ట 300 రూపాయలు తో కొనుగోలు చేసి పశువులకు వేస్తున్న ఒక్కరోజు కూడా సరిపడలేదని మొరపెట్టుకున్నారు దాన రేట్లు అధికమయ్యాయి జీవనోపాధిగా పాడి పశువులు పెట్టుకుంటే ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదని లేదని కరువు బృందం దృష్టికి తెలిపారు ఎలాగైనా ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు పి యాలేరు సొసైటీ చైర్మన్ కృష్ణమోహన్ చౌదరి మాట్లాడుతూ బ్యాంకు వ్యవస్థలో మిగిలిన బ్యాంకులన్నీ ఆన్లైన్ వెబ్లాండ్ ద్వారా రైతులకు రుణాలుఅందిస్తున్నాయి సహకారబ్యాంకులు మాత్రంపట్టాదారు పాస్ పుస్తకం కచ్చితంగా ఉండాలని నిబంధనలు పెట్టడంతో రైతులకు రుణాలు అందించ లేకపోతున్నామని సమస్య పరిష్కరించాలని అధికారులు దృష్టికి తెలిపారు అలాగే సొసైటీ ద్వారా పెట్రోల్ బంక్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని అన్నారు కలెక్టర్ ఆనంద్ స్పందించి పరిష్కరిస్తామని సమాధానమిచ్చారు పి యాలేరు సొసైటీ నూతన భవనాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో హనుమంత రెడ్డి ఎమ్మార్వో లక్ష్మానాయక్ రైతులు పాల్గొన్నారు



గుంతకల్లులో 'గుమ్మనూరు' మార్క్: ఏకగ్రీవాల ప్రభంజనంతో టీడీపీలో కొత్త 'జోష్'

బలపరచేందుకు నియోజకవర్గంలో బలమైన పునాదులు వేస్తున్నారు.

రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా ఏకగ్రీవాల రికార్డు: స్థానిక సంస్థల స్థానాల్లో జరిగిన ప్రక్రియలో గుమ్మనూరు జయరామ్ వేసిన ఎత్తుగడలు నియోజకవర్గంలో రాజకీయ ప్రభంజనం సృష్టించాయి. రాష్ట్రంలోనే ఏ నియోజకవర్గంలోనూ జరగని రీతిలో ఇక్కడ భారీ స్థాయిలో ఏకగ్రీవాలు సాధించడం గమనార్హం. మండలాల్లో తిరుగులేని పట్టు: గుంతకల్లు, గుత్తి, పామిడి మండలాల్లో ఖాళీగా ఉన్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలన్నింటినీ ఏకగ్రీవం చేయడంలో గుమ్మనూరు వర్గం విజయం సాధించింది.గుత్తి మున్సిపాలిటీలో ఏకగ్రీవాల హోరు: గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 32 వార్డులలో ఏకంగా 24 వార్డులను ఏకగ్రీవం చేసి ప్రత్యర్థులకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా పూర్తి ఆధిపత్యాన్ని చాటారు. ఈశ్వర్ పొలిటికల్ ఎంట్రీకి వ్యూహాత్మక అడుగులు: ఈ ఏకగ్రీవాల వ్యవహారమంతా గుమ్మనూరు తనయుడు ఈశ్వర్ రాజకీయ భవిష్యత్తు కోసం నియోజకవర్గంలో వేస్తున్న వ్యూహాత్మక ఎత్తులలో భాగమేనని రాజకీయ వర్గాల్లో స్పష్టమవుతోంది. నియోజకవర్గవ్యాప్తంగా నాయకులను సమన్వయం చేయడంలోనూ, ఏకగ్రీవాల వ్యూహాన్ని విజయవంతంగా అమలు చేయడంలోనూ ఈశ్వర్ చురుగ్గా వ్యవహరించారు. ఈ చారిత్రాత్మక విజయాలతో నియోజకవర్గంలోని టీడీపీ శ్రేణుల్లో, కార్యకర్తల్లో నయా 'జోష్' నెలకొంది. పంచాయతీ ఎన్నికలలోనూ 'గుమ్మనూరు' మార్క్ నిలుస్తుందా?:ఇప్పుడు అందరి దృష్టి రాబోయే పంచాయతీ ఎన్నికలపైనే పడింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ వార్డుల స్థాయిలోనే కాకుండా, గ్రామీణ స్థాయిలో జరగబోయే పంచాయతీ పోరులో కూడా గుమ్మనూరు జయరామ్ తన మార్కు ఏకగ్రీవాల ట్రెండ్‌ను నిలుపుకుంటారా? అనేది ఆసక్తికరంగా మారింది.పల్లె పోరులో సవాల్: సాధారణంగా పంచాయతీ ఎన్నికలు స్థానిక వర్గపోరు, వ్యక్తిగత విభేదాలతో నిండి ఉంటాయి. అయితే, నియోజకవర్గంలో ఇప్పటికే సాధించిన తిరుగులేని ఏకగ్రీవాల వేగాన్ని కొనసాగిస్తూ, గ్రామ పంచాయతీల్లోనూ వీలైనన్ని ఎక్కువ సర్పంచ్, వార్డు స్థానాలను ఏకగ్రీవం చేయడమే లక్ష్యంగా గుమ్మనూరు శ్రేణులు వ్యూహాలు రచిస్తున్నాయి.ఈశ్వర్ నాయకత్వానికి పరీక్ష: రాబోయే పంచాయతీ ఎన్నికలు ఈశ్వర్ రాజకీయ నాయకత్వ సామర్థ్యానికి, పట్టుకు మరో పెద్ద పరీక్షగా మారనున్నాయి. గుంతకల్లులో కొత్త 'పవర్ క్లస్టర్' గుంతకల్లు, గుత్తి, పామిడి ప్రాంతాల్లో ఏకగ్రీవాలతో సాధించిన ఈ విజయం టీడీపీకి తిరుగులేని బలాన్ని ఇచ్చింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీల ఏకగ్రీవాలతో వేసిన ఈ బలమైన పునాది.. రాబోయే పంచాయతీ ఎన్నికలలో కూడా 'గుమ్మనూరు మార్క్' రాజకీయాలను నిలబెడుతుందో లేదో వేచి చూడాలి!

కొత్త ఓటర్లకు ఓటు వేసే విధానం తెలియజేయండి



పూలు చల్లి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కనగానపల్లి మండల జడ్పీటీసీ అభ్యర్థి సాకే పోతలయ్య, కోనాపురం ఎంపీటీసీ అభ్యర్థి కురుబ శివలింగ, కనగానపల్లి ఎంపీటీసీ అభ్యర్థి బోయ దాసరి పార్వతి, చెన్నేకొత్తపల్లి జడ్పీటీసీ అభ్యర్థి శివలక్ష్మి, ముష్టికోవెల ఎంపిటిసి అభ్యర్థి నాగలక్ష్మమ్మ, న్యామద్దల ఎంపీటీసీ-1 అభ్యర్థి రాములమ్మ, న్యామద్దల ఎంపీటీసీ-2 అభ్యర్థి పెద్దన్న, చెన్నేకొత్తపల్లి ఎంపీటీసీ-1 అభ్యర్థి మాదెం సూర్యనారాయణ రెడ్డి, వెంకటంపల్లి ఎంపీటీసీ అభ్యర్థి వై.అరుణ తో పాటు పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రచారంలో ఎమ్మెల్యే సునీతకు అనూహ్య స్పందన వచ్చింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ తాను గతంలో మంత్రిగా ఉన్నప్పటి కంటే ఇప్పుడే ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో ఎక్కువఅభివృద్ధిపనులు చేస్తున్నానన్నారు. రైతులకు సాగునీరు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో పెద్ద ఎత్తున చెరువులకు నీరు ఇచ్చామన్నారు. పేరూరు ప్రాజెక్టుకు భూమి ఇచ్చిన రైతులకు పూర్తి పరిహారం అందిస్తున్నట్టు తెలిపారు. అలాగే గతంలో తెగిపోయిన రెడ్డివారికుంట చెరువును రూ. 90 లక్షలతో పునర్నిర్మించామని.. కోనాపురం గ్రామంలో రూ.1కోటి 10లక్షలతో సీసీ రోడ్లు వేయడంతో పాటు, ఏ కాలనీకి ఏ రోడ్డు కావాలన్నా మంజూరు చేసి పూర్తి చేశామన్నారు. ఇలా చేసిన పనుల గురించి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి ఓట్లు వేయించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. మహిళలకు, దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం, ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం కింద రూ. 15వేలు, మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు ఇచ్చామన్నారు. గత ప్రభుత్వంలో తొలగించిన పింఛన్లను కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి మళ్లీ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. స్థానికంగా మరికొన్ని సమస్యలు తన దృష్టికి వచ్చాయని, ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికలు ముగిసినవెంటనే వాటన్నింటినీ పరిష్కరిస్తానన్నారు. పరిటాల రవి ఉన్నప్పటి నుండి నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలు విభేదాలను పక్కన పెట్టి కలిసికట్టుగాఉండిజడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. పరిటాల రవి హయాం తర్వాత ఇప్పటి వరకు కనగానపల్లి జడ్పీటీసీ గెలవ లేదని.. ఈసారి ఆ గెలుపు చూపిస్తామన్నారు.కనగానపల్లి,చెన్నేకొత్తపల్లి మండలాల్లో అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త, నాయకుడు పని చేయాలన్నారు. మంగళవారం సాయంత్రం వరకే ప్రచారం ఉంటుందని.. ఎవరూ సమయాన్ని వృథా చేయవద్దన్నారు. ఇదే వేదికపై రాప్తాడులో జరిగిన బాలికపై ఉన్మాది ఘటన గురించి పరిటాల సునీత ప్రస్తావిస్తూ, ఆ దారుణంపై మంత్రి లోకేష్ చలించిపోయారన్నారు. ఆ బాలిక దేవుని దయ వలన త్వరగా కోలుకుని తిరిగి రావాలని నియోజకవర్గ ప్రజలంతా కోరుకుంటున్నారన్నారు. మరోవైపు హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ 'సూపర్ సిక్స్' పథకాలను పకడ్బందీగా అమలు చేస్తోందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లో మౌలిక వసతులు, రహదారుల నిర్మాణానికి నిధులు ఇచ్చామన్నారు.రాష్ట్రానికిపెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తూ సరికొత్త పరిశ్రమలను తీసుకువస్తున్నామని వివరించారు. ఈ పరిశ్రమల ద్వారా నియోజకవర్గంలోని యువతకు స్థానికంగానే వందలాది ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాబోయే రోజుల్లో గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలన్నా, కేంద్ర, రాష్ట్ర నిధులు నేరుగా పల్లెలకు చేరాలన్నా ఓటర్లంతాకనగానపల్లి,చెన్నేకొత్తపల్లి మండలాల్లోని కూటమి జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



కూటమి అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యం



గ్రామీణ ప్రాం తాల్లో అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపడుతూ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి రూ.65 కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. ఈ రెండేళ్లలో రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు రూ.1,350 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. సామాజిక భద్రతా పింఛన్లను భారీగా పెంచి అర్హులైన లబ్ధిదారులకు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచేలా ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనా సామర్థ్యం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం, మంత్రి నారా లోకేష్ వేగవంతమైన కార్యాచరణ రాష్ట్ర అభివృద్ధికి బలంగా నిలుస్తున్నాయన్నారు. అందరి సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందిన ఆదర్శవంతమైనరాష్ట్రంగాతీర్చిదిద్దు తున్నారన్నారు. ఇలాంటి ప్రజా సంక్షేమ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కూటమి బలపరిచిన జడ్పీటీసీ బీజేపీ అభ్యర్థి బోయ వన్నూరుస్వామి కమలం గుర్తుపై ఓటు వేసి విజయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపిస్తే నిరంతరం ప్రజలకు అందుబాటు లో ఉంటూ గ్రామాల అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కృషి చేస్తారని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పరిశీలాకులు గుర్రప్ప, మండల పార్టీ అధ్యక్షుడు తలారి గంగాధర్, కాదలూరు మోహన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగళ్లి రాజు, జెడ్పీటిసి అభ్యర్థి వన్నూరుస్వామి, తదితరులు పాల్గొన్నారు.



దౌర్జన్యాలు, బెదిరింపులను సహించం : మంత్రి



- గ్రామీణ అభివృద్ధికి కూటమిద అభ్యర్థులను గెలిపించండి
- పోతుకుంట, రావులచెరువులో ఎన్డీఏ అభ్యర్థులకు మద్దతుగా మంత్రి ఎన్నికల ప్రచారం
- ప్రతి గ్రామానికి రహదారి.. ప్రతి ఇంటికీ తాగునీరు అందించడమే లక్ష్యం
- ప్రశాంతంగా ఎన్నికలు..ప్రజలతీర్పే కీలకం

ధర్మవరం నవంబర్ 2, మనంన్యూస్ :
గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల సందర్భంగా కొందరు వ్యక్తుల ద్వారా భయాందోళనలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, కూటమి అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలను బెదిరించడం లేదా ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించే చర్యలను సహించబోమనిమంత్రి సత్య కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. సోమవారం ధర్మవరం మండలం పోతుకుంట జడ్పీటీసీ అభ్యర్థి భీమనేని శ్వేత, ఎంపీటీసీ అభ్యర్థి అంగజాల రాజు తరపున ప్రచారం చేయడానికి రాష్ట్ర కుటుంబ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ విచ్చేశారు. మంత్రికి ఎంపీటీసీ అభ్యర్థి అంగజాల రాజు బాణ సంచాల పేల్చుతూ.. వాయిద్యాల నడుమ పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అభ్యర్థులతో కలిసి మంత్రి ప్రచారం చేస్తూ మీ అమూల్యమైన ఓటును సైకిల్, కమలం గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలని ఓటర్లను అభివాదం చేస్తూ ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎక్కడైనాఎన్నికల సమయంలో దౌర్జన్యాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజలు ప్రశాంతంగా తమ పనులు చేసుకునేవాతావరణాన్నికల్పించడమే ప్రభుత్వ లక్ష్యమ న్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధిని వేగవంతం చేయా లంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యాశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్‌యాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ధర్మవరం రూరల్ మండలంలోనిపోతుకుంట,రావులచెరువు గ్రామా ల్లో సోమవారం ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామానికి రహదారి, ప్రతి ఇంటికీ తాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని సత్యకుమార్ యాదవ్‌తెలిపారు. గ్రామీణప్రాంతాలరూపురేఖలు మార్చేం దుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అభివృద్ధి తమ అజెండా కాగా, సంక్షేమం తమ నిబద్ధత అని పేర్కొ న్నారు. గతంలో వైసీపీ హయాంలో దౌర్జన్యాలు, కబ్జాలు, కమిషన్ల ఆరోపణలు ఉండేవని విమర్శించారు. ప్రస్తుతం అభివృద్ధి,సంక్షేమకార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ధర్మవరం నియోజకవర్గానికి గతంలో ఉన్న అపఖ్యాతినితొలగించిఅభివృద్ధి ప్రాంతంగా తీర్చిదిద్దుతా మని పేర్కొన్నారు.ధర్మవరంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రశాంత వాతావరణంలో మున్సిపల్ ఎన్నికలు జరిగాయని మంత్రి తెలిపారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల తీర్పు ఎలా ఉండబోతోందో వైసీపీకి అర్థమైందని, అందుకే ఆ పార్టీ నాయకులు విమర్శలకు దిగుతున్నారని ఆరోపించారు.ఈ నెల 5న జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు.ప్రజలుఅన్నివిషయాలను గమనిస్తున్నారని, తమ నిర్ణయాన్ని ఓటు ద్వారా వెల్లడిస్తారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంక్షేమ పథకాలను అందిస్తోందని మంత్రి వివరించారు. సామాజిక భద్రతా పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచడం, దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేల పెన్షన్ అందిస్తున్నట్లు తెలిపారు. ఉచిత రేషన్ పంపిణీ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, నేతన్నలకు రూ.25 వేల ఆర్థిక సహాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల ద్వారా వివిధ వర్గాలకు ప్రభు త్వం అండగా నిలుస్తోందన్నారు.ధర్మవరం నియోజకవర్గ గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. గతంలో మ్యాచింగ్ గ్రాంట్ అందక జల్ జీవన్ మిషన్ కింద కేంద్రం మంజూరు చేసిన సుమారు రూ.43 కోట్ల పనులు నిలిచిపోయాయని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పనులను తిరిగి ప్రారంభిం చామని, జల్ జీవన్ మిషన్ 2.0 కింద మరో రూ.15 కోట్ల నిధులు తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రతి ఇంటికీ తాగునీరు అందించడమే లక్ష్యమన్నారు. దశాబ్దాలుగా రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కత్తేకొట్టాల, బత్తాపురం తండా,చింతలపల్లి,వసంతపురం,చిగిచెర్ల, ముక్కనేసనపల్లి తదితర గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు.పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు తీసుకొచ్చామని, పల్లె పండుగ 2.0 ద్వారా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు చెప్పారు.ధర్మవరం నియోజకవర్గాన్ని కరువు ప్రభావం నుంచి బయటకు తీసుకొచ్చి ఉద్యాన పంటల అభివృద్ధికి అనువైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రణాళికలో భాగంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.హెచ్ఎన్ఎస్ఎస్ 276వ కిలోమీటర్ నుంచి పీబీఆర్‌రైట్ కెనాల్67వకిలోమీటర్‌వరకు ఇంటర్‌లింకింగ్ ప్రతిపాదనకు డీపీఆర్ సిద్ధమైందని, అనుమతుల దిశగా చర్యలుకొనసాగుతున్నాయనివివరించారు. ఈ ప్రతిపాదన అమలైతే ధర్మవరం రూరల్ ప్రాంతంలోని 17 చెరువు లను నింపుకునే అవకాశం ఉంటుందన్నారు. గ్రామాల అభివృద్ధిలో జడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ, సర్పంచ్‌ల పాత్ర కీలకమని మంత్రి పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో ప్రజల మద్దతుతో ఎన్నికైన కూటమి ప్రతినిధులు ఉంటే గ్రామాల అవసరాలను గుర్తించి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులను వేగవంతం చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మాజీఎంపీపీవేణుగోపాల్‌రెడ్డి, తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి భీమనేని విజయ సారథి, మాజీ జడ్పీటిసి మేకల రామాంజనేయులు, పోతుకుంట రమేష్, తదితరులు పాల్గొన్నారు. ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా కూటమి అభ్యర్థులను గెలిపించాలి... మంత్రి ధర్మవరం రూరల్ జడ్పీటీసీ స్థానానికి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భీమనేని శ్వేత, పోతుకుంట ఎంపీటీసీ స్థానానికి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అంగజాల రాజు, రావులచెరువు ఎంపీటీసీ స్థానానికి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీదల ఈరాదేవిని,ధర్మవరం రూరల్ జడ్పీటీసీ అభ్యర్థి భీమనేని శ్వేత, బత్తలపల్లి జడ్పీటీసీ అభ్యర్థి జక్కంపూటి స్వరూప రాణి, కూటమి తరపున పోటీ చేస్తున్నారని తెలిపారు. తాడిమర్రి జడ్పీటీసీ స్థానానికి దేవర రాము, ముదిగుబ్బ జడ్పీటీసీ స్థానానికి గొడ్డుమర్రి ఆది నారాయణ బీజేపీ తరపున పోటీ చేస్తున్నట్లు వివరిం చారు.గెలిపించాలని మంత్రి కోరారు. అభ్యర్థులకు కేటా యించిన సైకిల్, కమలం గుర్తులపై ఓటు వేసి కూటమికి మద్దతు తెలపాలని ఓటర్లను కోరారు.



ధర్మవరం మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతం.. నేడు ఓటరు తీర్పు వెల్లడి

- చైర్మన్ పీఠం కూటమికే దక్కుతుందా..? పరిసే సుధాకర్‌కు భారీ మెజార్టీపై పట్టణంలో చర్చ



ధర్మవరం నవంబర్ 2 మనంన్యూస్ :
ధర్మవరం మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతా వరణంలో ముగియడంతో అధికారులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో 48 వార్డుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుక ోకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగింది. నేడు బీఎస్ఆర్ పాఠశాలలో జరగనున్న ఓట్ల లెక్కింపుతో పట్టణంలో ఏ పార్టీకి ఎన్ని వార్డులు దక్కనున్నాయి, మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని ఎవరు అధిరోహించనున్నారనే ఉత్కంఠ నెలకొంది. మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 1,06,250 మంది ఓటర్లకు గాను సుమారు 89 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు సమా చారం. ప్రశాంత వాతావరణంలో జరిగిన పోలింగ్ అనంతరం అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్స్ లో నిక్షిప్తమైంది. నేడు వెలువడనున్న ఫలితాల కోసం రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, కార్యకర్తలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.చైర్మన్ పీఠంపై కూటమి ధీమా...ధర్మవరం మున్సిపల్ చైర్మన్ పదవి కోసం ఎనిమిది మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. కూటమి తరపున తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పరిసే సుధాకర్, వైసీపీ అభ్యర్థి కాచర్ల అంజి మధ్య ప్రధాన పోటీ నెలకొంది. ఎన్నికల ప్రచారంలో ఇరువురు అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం నిర్వహించారు. అయితే పట్టణంలోని పలుచోట్ల కూటమి అభ్యర్థి పరిసే సుధాకర్ భారీ మెజార్టీతోవిజయం సాధించిచైర్మన్‌పీఠాన్ని అధిరోపి స్తారనే చర్చ జోరుగా సాగుతోంది. మరోవైపు వైసీపీ అభ్యర్థి కాచర్ల అంజి ఎన్ని ఓట్లు సాధిస్తారు? వైసీపీకి ఎన్ని కౌన్సిలర్ స్థానాలు దక్కుతాయి? అనే అంశాలపై కూడా పట్టణ ప్రజల్లో ఆసక్తికర చర్చ కొనసాగుతోంది.నాలుగు వార్డుల్లో బీజేపీ, జనసేన ప్రభావం...బీజేపీ, జనసేన పార్టీల అభ్యర్థులు నాలుగు వార్డుల్లో రెండు పార్టీ వ్యక్తులకు బి ఫామ్ అందించి పోటీ చేయడం ఎన్నికల్లో మరో ఆసక్తికర అంశంగా మారింది. ఈ అభ్యర్థులు సాధించే ఓట్లు ప్రధాన పార్టీల అభ్యర్థుల విజయావకాశాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయన్నది ఇప్పుడు చర్చనీయాం శంగా మారింది. ప్రత్యేకించి హోరాహోరీ పోటీ నెలకొన్న వార్డుల్లో ఈ పార్టీల అభ్యర్థులుచీల్చే ఓట్లు గెలుపోటములను నిర్ణయించే అవకాశంఉందని రాజకీయవిశ్లేషకులు భావిసు న్నారు. నేడు తేలనున్న అభ్యర్థుల భవితవ్యం... బీఎస్ఆర్ పాం ాశాలలో జరగనున్న కౌంటింగ్‌తో 48వార్డుల్లో ఏపార్టీఅభ్యర్థులుకౌన్సిలర్లుగా విజయం సాధిస్తారు? మున్సిపల్ చైర్మన్ పీఠం ఎవరికి దక్కు తుంది?అనే ప్రశ్నలకు సమాధానం లభించనుంది. ఓటరు తీర్పు వెల్లడికానున్న నేపథ్యంలో ధర్మవరం పట్టణం లో రాజకీయ ఉత్కంఠ తారస్థాయికి చేరింది. కూటమి భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందన్న అంచనాలు నిజమవుతాయా? లేక వైసీపీ అనూహ్య ఫలితాలతో సత్తా చాటుతుందా? అన్నది మరికొద్ది గంటల్లో తేలనుంది.





అనంతలో కేంద్ర కరువు బృందం పర్యటన

- జిల్లాలోని కరువు పరిస్థితిపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించిన ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం
- ఖరీఫ్-2026 కరువు పరిస్థితులను ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీంకు వివరించిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



అనంతపురం, కలెక్టరేట్ నవంబర్ 02 మనంన్యూస్ :
అనంతపురంకలెక్టరేట్లోని రెవెన్యూభవనంలోసోమవారంఉమ్మడి అనంతపురం జిల్లాల్లో కరువు పరిస్థితిపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం లీడర్ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి చిన్మయ్ గోట్మార రాష్ట్ర నోడల్ అధికారి మరియు రాష్ట్ర వ్యవసాయ డైరెక్టర్ మనజీర్ జీలానీ సమూన్, గోయి దొడ్డి డా.కె.పొన్నుస్వామి, మరియు కరువు బృందం సభ్యులు మహాలనోబిస్ జాతీయ పంట అంచనా కేంద్రం (వ్యవసాయ మరియు కుటుంబ సంక్షేమ శాఖ) సహాయ సంచాలకులు ప్రభా కాంతి, గ్రామీణ శాఖ అండర్ సెక్రటరీ వినోద్ సమంత్, వ్యయ విభాగం డిప్యూటీ డైరెక్టర్ పంకజ్ పహాడియా, ఆంధ్రప్రదేశ్ పర్యవేక్షణ మరియు మూల్యాంకన డైరెక్టరేట్ డైరెక్టర్ ఎన్.వి.సతీష్ సీమకుర్తి సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, హార్టి కల్చర్ డిడి ఉమాదేవి, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ చంద్, డీఆర్డీఏ పిడి శైలజ,సీపీఓబాలాజీ నాయక్, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కణేకల్‌లో వైసీపీ అభ్యర్థుల ప్రచారం జోరు

జడ్పీటీసీ అభ్యర్థి చెన్నకేశవరెడ్డితో కలిసి ఎంపీటీసీ అభ్యర్థుల ప్రచారం



కణేకల్, నవంబరు 2 మనంన్యూస్ : మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సోమవారం ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టారు. మండల జడ్పీటీసీ అభ్యర్థి చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో 1,2,3,ఎంపీటీసీ అభ్యర్థులు కలందర్, షాదిక్, పెద్దదేవర సనా సుల్తాన్ తమ మద్దతుదారులతో కలిసి ప్రచార కార్యక్రమంలో భాగంగా ఓటర్ల ను నేరుగా కలిసి ఈ నెల 5 వ తేదీన జరిగే ఎన్నికలో తమ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఓటర్ల ను అభ్యర్థించారు.మండల కేంద్రం లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ తమ అభ్యర్థిత్వాన్ని పరిచయం చేసుకుని తమను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామని విజ్ఞప్తి చేశారు.స్థానిక సమస్యలు, గ్రామాల అభివృద్ధి, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పనిచేయడం వంటి అంశాలను ప్రజలతో చర్చించారు. ప్రచారంలో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు సమన్వయంతో ముందుకు సాగుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చిన నేపథ్యంలో మండల కేంద్రం లోనే గాక అన్ని గ్రామాల్లో రాజకీయ సందడి నెలకొంది.

నేడు జరిగే బగలగుంటే శ్రీ మారమ్మదేవి జాతర మహోత్సవంను జయప్రదం చేయండి

– టిడిపి నాయకుడు కసాపురం చిత్తయ్య యాదవ్



మడకశిర, నవంబర్ 02,మనంన్యూస్: నేడు మంగళవారం కర్నాటక రాజధాని బెంగళూరు నగరంలోని బగలగుంటే శ్రీ మారమ్మదేవి జాతర మహోత్సవంను జయప్రదం చేయాల్సిందిగా గుడిబండ మండలం తెలుగుదేశం పార్టీ నాయకుడు హిరేతుర్పి గొల్లహట్టికి చెందిన కసాపురం చిత్తయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ అమ్మవారి హారతి జాతర మహోత్సవంలో భాగంగా బెంగళూరులోని మల్లసంద్రలోని తమ స్వగృహంలో ఏర్పాటు చేసిన విందు భోజనంనకు బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, నాయకులు, అభిమానులు ప్రతి ఒక్కరు హాజరై విందు భోజనంఅరగించి బగలగుంటేశ్రీమారమ్మదేవి కృపకు పాత్రులు కావాల్సిందిగా చిత్తయ్యకోరారు.మంగళవారం మధ్యాహ్నం 12.30 గంటలనుండి అమ్మవారి ప్రసాదం విందు భోజనం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరు బెంగళూరులోని మల్లసంద్ర తమ స్వగృహంనందు ఆహ్వానించువారు ఎస్. చిత్తయ్య శ్రీమతి భాగ్యమ్మ,జస్వంత్ యాదవ్, అజిత్ లు.పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

ఆర్డీవో రామభూపాల్‌రెడ్డి, కమిషనర్ వెంకటరమణయ్య వెల్లడి



ధర్మవరం నవంబర్ 2 మనంన్యూస్ : పట్టణంలోని సంజయ్‌నగర్ ప్రభుత్వ పురపాలక బాలుర ఉన్నత పాఠశాలలో అక్టోబర్ 3న నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆర్డీవో రామభూపాల్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య తెలిపారు. మంగళవారం వారు కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించి ఏర్పాట్లను సమీక్షించారు.కౌంటింగ్ కోసం 12 టేబుళ్లు ఏర్పాటు చేయడంతోపాటు 248 మంది సిబ్బందిని నియమించినట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ వివరాలను ఎప్పటికప్పుడు వెల్లడించేందుకు సమీపంలోని బీఎస్ఆర్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల్లో 82,663 ఓట్లు పోలయ్యాయని, చైర్మన్, కౌన్సిలర్ ఓట్లను వేర్వేరుగా లెక్కిస్తామని వివరించారు. ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని, మంగళవారం సాయంత్రంలోగా ఫలితాలు వెల్లడించే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మవరం మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై మామా అల్లుళ్ల ఆసక్తికర సంభాషణ

ధర్మవరం నవంబర్ 2 మనంన్యూస్ :



ధర్మవరం మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో పట్టణ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. నేడు బీఎస్ఆర్ పాఠశాలలో జరగనున్న ఓట్ల లెక్కింపుపై పట్టణంలో ఎక్కడ చూసినా ఆసక్తికర చర్చలు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఓటరు తీర్పుపై మామా అల్లుళ్ల మధ్య జరిగిన సంభాషణ ఇలా సాగింది.

అల్లుడు: ఏంమామా! ధర్మవరంమున్సిపల్ ఎన్నికల ఫలితాలు నేడే కదా? ఎవరు చైర్మన్ అవుతారంటావు?

మామ: అవునురా అల్లుడూ! నేడే అసలు సిసలైన రాజకీయ సందడి మొదలవుతుంది. 48 వార్డుల్లో ఎవరు గెలుస్తారో, ఏ పార్టీకి ఎన్ని స్థానాలు వస్తాయో చూడాలి.

అల్లుడు: మరి చైర్మన్ అభ్యర్థుల్లో ఎవరి పరిస్థితి బాగుందంటావు మామా?

మామ: పట్టణంలో అయితే కూటమి తరపున టీడీపీ అభ్యర్థి పరిసే సుధాకర్ భారీ మెజార్టీతో గెలుస్తాడని చాలామంది మాట్లాడుకుంటున్నారు. వైసీపీ తరపున కాచర్ల అంజి కూడా గట్టిగానే పోటీ చేశాడు. కానీ అసలు విషయం ఓట్ల లెక్కింపు తర్వాతే తెలుస్తుంది.

అల్లుడు: అంటే చైర్మన్ పీఠం కూటమికే దక్కుతుందని అనుకుంటున్నావా మామా?

మామ: పట్టణంలో అలాంటి చర్చే ఎక్కువగా వినిపిస్తోంది అల్లుడూ. అయితే ప్రజలు ఎవరికి పట్టం కట్టారో అధికారిక ఫలితాలు వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

అల్లుడు: మరి వైసీపీ వాళ్లకు ఎన్ని కౌన్సిలర్ స్థానాలు వస్తాయంటావు?

మామ: అదే ఇప్పుడు అందరిలోనూ ఆసక్తి కలిగిస్తున్న ప్రశ్న. టీడీపీ, వైసీపీ అభ్యర్థుల మధ్య గట్టి పోటీ జరిగిన వార్డులు చాలానే ఉన్నాయి. ఏ వార్డులో ఎవరు గెలుస్తారో, ఎవరికి మెజార్టీ వస్తుందో నేడే తేలుతుంది.

అల్లుడు: బీజేపీ, జనసేన వాళ్లు కూడా నాలుగు వార్డుల్లో పోటీ చేశారుగా మామా! వాళ్ల వల్ల ఎవరికి లాభం జరుగుతుందంటావు?

మామ: అదే కొసమెరుపురా అల్లుడూ! వాళ్లు సాధించే ఓట్లు కొన్ని వార్డుల్లో ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపోటములను ప్రభావితం చేసే అవకాశం ఉంది. అందుకే ప్రతి వార్డు ఫలితంపై ఆసక్తి పెరిగింది.

అల్లుడు: ఎన్నికలు మాత్రం చాలా ప్రశాంతంగా జరిగాయి మామా!

మామ: అవునురా! జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ప్రత్యేకనిఘాఏర్పాటు చేయడంతో48వార్డుల్లో ఎలాంటి అవాంఛనీయసంఘటనలుజరగకుండా పోలింగ్‌ప్రశాంతంగాముగిసింది.ఇప్పుడు కౌంటింగ్ కూడాసజావుగా జరిగిప్రజల తీర్పు వెల్లడైతే చాలు.

అల్లుడు: సరే మామా! మరి నేడు ఎవరు చైర్మన్ అవుతారో, మన వార్డులో ఎవరు కౌన్సిలర్‌గా గెలుస్తారో చూద్దాం!

మామ:అంతే అల్లుడూ! ప్రజల తీర్పే అంతిమ తీర్పు. నేడు ధర్మవరం మున్సిపాలిటీ రాజకీయ భవిష్యత్తు తేలిపోతుంది!

ప్రజాసేవే అభిమతం...అభివృద్ధే లక్ష్యం

– పోతుకుంట అభివృద్ధికి మరిన్ని ప్రణాళికలు.. ఎంపీటీసీగా గెలిపించాలని అంగజాల రాజశేఖర్ కోరారు..



ధర్మవరం(పోతుకుంట), నవంబర్ 2 మనంన్యూస్ :

గ్రామాభివృద్ధి, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని ధర్మవరం మండలం పోతుకుంట ఎంపీటీసీ స్థానం ఎన్డీఏ కూటమి బీజేపీ అభ్యర్థి అంగజాలరాజశేఖర్‌తెలిపారు. గతంలో సర్పంచిగా నా భార్య అంగజాల నాగవేణి పని చేసిన సమయంలో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను కొనసాగించాను. ఎంపీటీసీగా అవకాశం కల్పిస్తే మరిన్ని మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తాననిపేర్కొన్నారు. ఈమేరకుఓటర్లకు భవిష్యత్తు లోచేసే తన అభివృద్ధి ప్రణాళికలను వెల్లడించారు.

సర్పంచిగా పలు అభివృద్ధి పనులు... గతంలో సర్పంచిగా ఉన్న సమయంలో పోతుకుంట గ్రామంలోని ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్లు, వీధి దీపాలు, సీసీ రహదారులు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసినట్లు రాజశేఖర్ వివరించారు. గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్ ఏర్పాటుతో పాటుఉన్నతపాఠశాల అప్‌గ్రేడేషన్‌కు తన వంతు కృషి చేసినట్లు తెలిపారు. ఎస్సీ కాలనీలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ముఖద్వారాన్ని రూ.2 లక్షల సొంత నిధులతో నిర్మించినట్లు పేర్కొన్నారు. బృందావన్ కాలనీలో రామాలయానికి కమ్యూనిటీ హాలు, చౌడమ్మ ఆలయం, అభయాంజనేయస్వామి విగ్రహం, మహర్షి వాల్మీకి విగ్రహాల ఏర్పాటు వంటి కార్యక్రమాలకుసహకరించినట్లువెల్లడిం చారు.పోతుకుంట



నుంచి బృందావన్ కాలనీ వరకు వీధి దీపాలు ఏర్పాటు చేయించడంతో పాటు, ఇందిరమ్మ కాలనీకి ఆర్‌వో వాటర్ ప్లాంట్, గ్రామంలో చెత్త సేకరణకు ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్సీ కాలనీ సమీపం లో నాగులకట్ట నిర్మాణానికి సహకరించడంతో పాటు చెత్త సేకరణ షెడ్డు వద్ద బోరు, ఫెన్సింగ్ పనులు చేయించినట్లు వివరించారు. కరోనా సమయంలో పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు, మాస్కులు పంపిణీ చేసినట్లు, గత పదేళ్లుగా పేద కుటుంబాల్లో మరణాలు సంభవిం చినప్పుడుఅంత్యక్రియల నిమిత్తంఒక్కో కుటుం బానికి రూ.5 వేల చొప్పున సొంత నిధులతో ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. వేసవిలో పోతుకుంట, బీసీ కాలనీ, బృందావన్ కాలనీల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

ఎంపీటీసీగా అవకాశం ఇస్తే మరిన్ని పనులు... ఎంపీటీసీగా గెలిపిస్తే గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి పోతుకుంట, బృందావన్‌కాలనీల్లోనీటిట్యాంకులు నిర్మించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కురుబల ఆరాధ్య దైవమైన శ్రీ భక్త కనకదాస విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానన్నారు.డ్రైనేజీ కాలువలు, సీసీ రహదారులు, వీధి దీపాల ఏర్పాటు, వ్యవసాయ పొలాలకు రహదారుల నిర్మాణం, మరమ్మతులు చేపడతానని తెలిపారు.పేదకుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు తాళిబొట్టుతోపాటు ఆర్థికసాయం, నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువులకు సహకారం అందిస్తానన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణం, గ్రామంలో ప్రత్యేక కమ్యూనిటీ హాలు, ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. పోతుకుంట చెరువు మరవ నీరు పంట పొలాల్లోకి వెళ్లకుండా ప్రత్యేక కాలువ ఏర్పాటు, చెరువు కట్టపై గంగమ్మ ఆలయ నిర్మాణం, పెద్దమ్మ, ముత్యాలమ్మ, మారెమ్మ ఆలయాల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటానన్నారు. ముస్లిం మైనారిటీల కోసం ఖబరస్తాన్‌లో కాంపౌండ్ వాల్, బోరు తదితర వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కుమ్మరి సామాజిక వర్గానికి కుమ్మరి వామి ఏర్పాటు కోసం 20 సెంట్ల స్థలం కేటాయించేలా ప్రయత్నిస్తానన్నారు. శ్మశాన వాటికలకు రహదారులు, కాంపౌండ్ వాల్, బోరు సదుపాయాలు కల్పించడంతో పాటు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి నాణ్యమైన



విద్యుత్ సరఫరాకు కృషి చేస్తానని వివరించారు.

అత్యవసర సేవలకు ప్రత్యేక ప్రాధాన్యం... గ్రామ ప్రజలకు అత్యవసర సమయంలో అండగా ఉండేందుకు సొంత నిధులతో 24 గంటల అంబులెన్స్‌సేవలు అందుబాటులోకి తీసుకువస్తానని రాజశేఖర్ తెలిపారు. హిందూ కుటుంబాల్లో మరణాలు సంభవించినప్పుడు మృతదేహాలను శ్మశాన వాటికకు తరలించేందుకు వైకుంఠ రథం, ముస్లిం మైనారిటీ కుటుంబాల కోసం జనాజా (ఆఖరి సఫర్) వాహనాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆశీస్సులు, పరిటాల శ్రీరామ్ సహాయం, చిలకం మధుసూదన్ రెడ్డి సహకారంతో పోతుకుంట ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులోఉంటూవారికష్టసుఖాల్లో భాగస్వామి నవుతాననిపేర్కొన్నారు.ప్రజాసేవే తన అభిమత మని, అభివృద్ధే లక్ష్యమని చెబుతూ పోతుకుంట ఎంపీటీసీగా తనకు అవకాశం కల్పించి ఆశీర్వదించాలని అంగజాల రాజశేఖర్ ఓటర్లను కోరారు.



పులివెందుల గడ్డపై వికసించిన ప్రజాస్వామ్యం : కాలవ ప్రకటన

రాయదుర్గం నవంబర్ 2 మనంన్యూస్ :
జగన్మోహన్ రెడ్డి వంటి దురహంకారి, నియంతృత్వ ధోరణి కలిగిన నాయకుడిని ఆయన సొంత నియోజకవర్గం పులివెందులలోనే ప్రజాస్వామ్య శక్తి రోడ్డుపై కూర్చోబెట్టిందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు వ్యాఖ్యానించారు. ప్రజల తీర్పు ముందు కుట్రలు, కుతంత్రాలు, అహంకారం, అరాచక రాజకీయాలు ఎక్కువకాలం నిలబడలేవని పులివెందుల ఎన్నికలు మరోసారి నిరూపించాయని స్పష్టం చేశారు. రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోసోమవారం విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా చెదురు ముదురు సంఘటనలు మినహా కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగాముగిశాయన్నారు. జగన్ నియంతృత్వానికి – ప్రజాస్వామ్య విలువలకు మధ్య పులివెందులలో మున్సిపల్ ఎన్నికలు జరిగాయన్నారు. రెండేళ్ల క్రితం జగన్ పార్టీని 11 సీట్లకే పరిమితం చేసినా ఆయన విపరీత మనస్తత్వంలో ఏ మాత్రం మార్పు రాలేదన్నారు. కుట్రలు, కుతంత్రాలు, దౌర్జన్యాలు, దుర్మార్గాల దారి మరవలేదన్నారు.



ప్రస్తుత ఎన్నికల్లో జగన్ పార్టీని చిత్తుగా ఓడించడానికి ఓటర్లు కంకణ బద్ధులై ఓట్లు వేశారన్నారు. 70 శాతం మంది ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకన్నారంటే.. అదే ప్రజాస్వామ్యానికి ఉన్న విలువన్నారు. ముఖ్యంగా పులివెందుల చరిత్రలో సామాన్యుడు తొలిసారి స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోగలిగారన్నారు.పులివెందులలో వైసిపి అభ్యర్థులు నిస్సహాయ స్థితిలో ఉన్నారని వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, వారికి ప్రజాదరణలేదని స్పష్టమవుతుం దన్నారు. పులివెందులలో స్థానికులు కాకుండా ఇంకెవరు వచ్చి ఓటు వేస్తాన్నారని ప్రశ్నించారు. జగన్ని నమ్మి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజా సమస్యలు పట్టించుకోకుండా కనీసం అసెంబ్లీకి కూడా రాకుండా ఎమ్మెల్యేగాఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు. అందుకే ప్రస్తుత ఎన్నికల్లో ప్రజలు వైకాపాను పట్టించుకోలేదని పేర్కొన్నారు. భూమిపై నియంతృత్వ పోకడలు ఎంతో కాలం కొనసాగిన దాఖలాలు లేవన్నారు. మాజీ సీఎం తన సొంత నియోజకవర్గంలోనే రోడ్డుమీద కూర్చోవాల్సి వచ్చిందంటే అదే ప్రజాస్వామ్య గొప్పతనమని నిరూపితమైందన్నారు. దురహంకారం, నియంతృత్వం జగన్మోహన్ రెడ్డి రూపంలో తలదించుకున్నాయన్నారు. వైకాపా ఇప్పటికైనా కుట్రలకు, దురహంకారపూరిత చర్యలకు పులిస్టాప్ పెట్టక పోతే రాష్ట్ర రాజకీయాల్లో ఆపార్టీ భూస్థాపితం కాక తప్పదన్నారు.ఇప్పటికైనా ప్రజాస్వామ్య విలువలను, ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ రాజకీయాలు చేయాలని హితవు పలికారు. లేకుంటే 2029 నాటికి వైకాపా రాష్ట్ర రాజకీయాల్లో శూన్యంగా మిగిలిపోక తప్పదని కాలవ శ్రీనివాసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరిశీలాకులు గుర్రప్ప, మార్కెట్ యార్డ్ చైర్మన్ యు.హనుమంత రెడ్డి, వైస్ చైర్మన్ మిద్దింటి ధానవేంద్ర, ఉస్మాన్ , యువత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మడకశిర కూటమి టిడిపి జడ్పీటీసీ అభ్యర్థి

గుండుమల చంద్రప్ప విజయం కోసం భారీ ప్రచారం

– గ్రామాల్లో మహిళలు హారతులతో ఘన స్వాగతం



మడకశిర, నవంబర్ 02,మనంన్యూస్: సీఎం చంద్రబాబు దీవెనలతో, మంత్రి నారా లోకేష్ బాబు ఆశీస్సులతో, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీల అండదండలతో మడకశిర కూటమి టిడిపి జడ్పీటీసీ అభ్యర్థి గుండుమల చంద్రప్ప విజయం కోసం కూటమి టిడిపి, జనసేన, బీజేపీ శ్రేణులు, యూత్స్, అభిమానులు, మహిళలు కలసి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ముమ్మరం చేసారు. దీనిలో భాగంగానే సోమవారం మడకశిర మండలంలోని ఆమిదాలగొంది పంచాయతీలోని టీడీ పల్లి, తాండ, ఎగువ, దిగువ రామగిరి, ఎగువ, దిగువ అచ్చంపల్లి, ఆమిదాల గొంది తదితర గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేస్తూ జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల సైకిల్ గుర్తుకు తమ విలువైన ఓటు వేసి,వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాల్సిందిగా చంద్రప్ప ప్రజలనుఅభ్యర్థిస్తు ఎన్నికల ప్రచారంలో ముందంజలో దూసుకుపోతున్న విషయం తెల్సిందే. గుండుమల చంద్రప్పకు గ్రామ గ్రామాన మహిళలు హారతులతో పూలవర్షం కురిపిస్తూప్రజలు ఘనస్వాగతంపలకడంవిశేషం. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భాస్కర్ రెడ్డి, టిడిపి యువనాయకుడు మంజునాథ్ గౌడ్,కోట్లరంగేగౌడ్, టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు, మహిళలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



అమరాపురం కూటమి జడ్పీటీసీ అభ్యర్థి శివరుద్రప్ప ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించండి

▪ అమరాపురం మండలంలో అభివృద్ధికి పట్టం కట్టండ ▪ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలు



అమరాపురం, నవంబర్ 02,మనంన్యూస్: అమరాపురం కూటమి టిడిపి జడ్పీటీసీ అభ్యర్థి ఎల్ శివరుద్రప్ప, ఎంపిటిసి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలు తెలిపారు. ఇదేనెల 5 న గురువారం జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా సోమవారం వారు కూటమి శ్రేణులతో కలసి అమరాపురం మండలం లోని బసవనపల్లి, ఆలదపల్లి,శివరం, హేమావతి, నిద్రగట్ట, హలుకురు, మద్దనకుంట, అమరాపురం, తమ్మడేపల్లి,వి.అగ్రహారం వలస పంచాయతీ గ్రామాలలో సోమవారంజడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల గెలుపుని ఆకాంక్షిస్తూ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విద్యావంతుడు, మృదుస్వభావి, సౌమ్యుడు,అందరివాడుఎల్శివరుద్రప్ప, 16మంది ఎంపీటీసీ అభ్యర్థుల సైకిల్ గుర్తుకు తమ విలువైన ఓటును వేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా వారు ప్రజలను కోరారు.గెలిచింది మేము, రోడ్లు వేసింది మేము, లైట్లు వేసింది మేము, తాగునీరు అందించింది మేము, అభివృద్ధి చేసింది మేము, సంక్షేమ పథకాలను అందిస్తున్నది కూటమి ప్రభుత్వంనని వారు వివరించారు.ఈ





నేపథ్యంలో ఈ స్థానిక సంస్థల ఎన్నికలలో ఓట్లు అడిగేది కూడా తామేనని,గెలిచేది కూడా మేమేనని వారు ధీమా వ్యక్తం చేసారు. ప్రతిపక్ష నేతలకు మా అభివృద్ధినిచూసి ఓట్లుఅడిగేనైతికహక్కు లేదన్నారు. 2028 జనవరి లోపు అమరాపురం చెరువుకు కృష్ణ జలాలు ఇసుకొచ్చి చెరువు నింపు తామని వారు మండలప్రజలకుభరోసానిచ్చారు. కార్యక్రమం లో టిడిపిమండలకన్వీనర్కృష్ణమూర్తి,సింగల్ విండో అధ్యక్షుడు గణేష్,మాజీ జడ్పీటీసీ అభ్యర్థి నరసింహ మూర్తి, జడ్పీటీసీఅభ్యర్థిశివరుద్రప్ప,16మంది ఎంపీటీసీఅభ్యర్థులు,టిడిపి,జనసేన,బీజేపీనాయ కులు, కార్యకర్తలు,అభిమానులుప్రజలు పాల్గొన్నారు.

అమరాపురం వైసీపీ జడ్పీటీసీ కాంతరాజు ఎంపీటీసీ అభ్యర్థుల గెలుపు కోసం ముమ్మర ప్రచారం

– వైకాపా సీనియర్ నాయకుడు వన్నూరక్క సోమనాథ్ రెడ్డి



అమరాపురం,నవంబర్ 2,మనంన్యూస్: అమరాపురం మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి హలుకురు కాంతరాజు, ఎంపీటీసీ అభ్యర్థులు విజయం కోసం మడకశిర నియోజక వర్గం వైకాపా సీనియర్ నాయకుడు వన్నూరక్క సోమనాథ్ రెడ్డి ఆధ్వరంలో సోమవారం అమరాపురం పట్టణంలో ఇంటింటా ఎన్నిక ప్రచారం ను ముమ్మరం చేసారు. దీనిలో భాగంగానే అమరాపురం పట్టణంలో సోమనాథ్ రెడ్డితో పాటు వైపీపీ శ్రేణులు ఇంటింటా వెళ్లి ఫ్యాన్గుర్తుకు తమఅమూలుమైన ఓటు వేసి వేయించి జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను అఖండమెజార్టీతోగెలిపించాల్సిందిగావైసీపీ సీనియర్ నాయకుడు సోమనాథ్ రెడ్డి ఇంటింటా ప్రచారం చేస్తూ ప్రజలను ఆయన అభ్యర్థించడం విశేషం. కార్యక్రమంలో అమరాపురం ఎంపీటీసీ అభ్యర్థి తిప్పేస్వామి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళలు, యూత్స్ పాల్గొన్నారు.



బత్తలపల్లి సమగ్ర అభివృద్ధికి ఎన్డీఏ అభ్యర్థులకు మద్దతివ్వండి

▪ సైకిల్ గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి ▪ ప్రజల వద్దకు వెళ్ల కూటమి అభ్యర్థులకు ఓట్లు అభ్యర్థించిన మంత్రి సత్యకుమార్



బత్తలపల్లి, నవంబర్ 02 మనంన్యూస్ :
స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లి మండలంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు మద్దతుగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య,కుటుంబసంక్షేమ, వైద్య విద్యాశాఖ మంత్రి, వై. సత్యకుమార్ యాదవ్, సోమవారం ఎన్నికల ప్రచారంనిర్వహించారు. బత్తలపల్లి మండల కేంద్రంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఎన్డీఏ కూటమి తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులు జక్కంపూటి స్వరూప (జడ్పీటీసీ), పోతక్క (ఎంపీటీసీ-1), మౌనిక (ఎంపీటీసీ-2)తో పాటు స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి మంత్రి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రజలను కలిసి, ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బత్తలపల్లి మండల సమగ్ర అభివృద్ధికి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని,గ్రామీణప్రాంతాల్లోప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాల అమలు, స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు కృషిచేయాల్సినఅవసరం ఉందని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధిపథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీచేరేలా క్షేత్రస్థాయిలో సమన్వ యంతో పనిచేయడం, గ్రామాల అవసరా లను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం స్థానిక సంస్థల బాధ్యతల్లో ముఖ్యమైన వని పేర్కొన్నారు. బత్తలపల్లి మండలంలోని గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలుకు జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు ప్రజలకుఅందుబాటులో ఉంటూ పని చేయాలని మంత్రిసూచించారు.స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్ర మాలను చేపట్టేం దుకు ప్రజల భాగస్వామ్యం, ప్రజాప్రతినిధుల చొరవ



అవసరమని తెలిపారు. ఎన్డీఏ కూటమి తరఫున పోటీచేస్తున్న జక్కంపూటి స్వరూప, పోతక్క, మౌనిక అభ్యర్థులకు సైకిల్గుర్తుపై ఓటు వేసి తమ మద్దతు తెలియజేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ బత్తలపల్లి మండల ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.తెదేపా మం డల కన్వీనర్ గోనుగుంట్లనారాయణరెడ్డి, సింగల్విండో అధ్యక్షుడుఆకలేటి వీరనారప్ప, గోనుగుంట్ల అమర్నాథ్ చౌదరి, జక్కంపూటి పురు షోత్తంచౌదరి, (బాబు) జక్కంపూటిచిట్టి(వెంకటేశ్వరచౌదరి),క్లస్టర్ ఇంచార్జ్ కాకర్లసురేందర్నాయుడు, వేల్పుమడుగు కేశవరెడ్డి, మాదినేనిచెన్నకేశవులు(రామాపురం కేశవ), చల్లాశ్రీనివాసులు,గడుపూటిబాబు, పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి

– ఎమ్మెల్యే సోదరుడు ధర్మవరం బాలాజీ



ఆత్మకూరు నవంబర్ 2 మనంన్యూస్ : కోట్ల రూపాయలతో గ్రామాలు అభివృద్ధి చేశాం చేసిన అభివృద్ధిని గుర్తించి తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సోదరుడు ధర్మవరపు బాలాజీ అన్నారు సోమవారం మండల పరిధిలోని ముట్టాలా గోరుదిండ్ల డీకే తండా గ్రామాలలోబాలాజీ మల్లికార్జున రెడ్డిలు టిడిపి నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు జడ్పిటిసి అభ్యర్థి బండి భారతి ఎంపీటీసీ అభ్యర్థి విపుష్పవతి లను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఆత్మకూరులో ఎంపీటీసీ అభ్యర్థి ఉరుముల మారెక్క ఇంటింటి ప్రచారం చేశారు ఓటు వేయాలని ఓటర్లను కోరారు ఈ కార్యక్రమంలో పి ఆలేరు సొసైటీ చైర్మన్ కృష్ణమోహన్ చౌదరి నాయకులు అనిల్ చౌదరి శశాంక్ చౌదరి మందఅక్కులన్న మూడిండ్ల అదేప్ప వెంకటేశులు బాబా కందుల ఓబుళపతి కన్వీనర్ శ్రీనివాసులు తిమ్మరాయుడు మాజీ జెడ్పిటిసి కుల్లాయప్ప సందీప్ చౌదరి నరసింహులు శ్రీనివాస్ రెడ్డి ఉరుముల ఓబులేసు మహేష్ రెడ్డి దాసు ఏకాంత తదితరులు పాల్గొన్నారు



బ్యాలెట్ పేపర్లను పరిశీలించిన ఆర్డీఓ రామ భూపాల్ రెడ్డి...



ధర్మవరం నవంబర్ 2 మనంన్యూస్ : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో నవంబర్5వ తేదీన నిర్వహించనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం నుంచి వచ్చిన బ్యాలెట్ పేపర్లను ఆర్డీఓ రామ భూపాల్ రెడ్డి, డీడీఓ శ్రీనివాసులు, ఎంపీడీవో వెంకటేశు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చిన బ్యాలెట్ పేపర్లలో దెబ్బతిన్న వాటిని గుర్తించి తొలగించాలని సిబ్బందికి సూచించారు. మొత్తం 8 టేబుళ్లలో ఒక్కో టేబుల్‌కు ఒక సూపర్‌వైజర్‌ను నియమించి బ్యాలెట్ పేపర్ల పరిశీలనకార్యక్రమాన్ని నిర్వహించినట్లుతెలిపారు.ఎన్నికలప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏవో నబి, కార్యాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల ఉపాధ్యాయులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి డిమాండ్

ధర్మవరం నవంబర్ 2 మనంన్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల విధులు కేటాయించిన ఉపాధ్యాయులు,ఉద్యోగులకుఅవసరమైనమౌలిక సదుపాయాలు కల్పించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి అధికార యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ధర్మవరంలోని యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.సుదూర ప్రాంతాలకు విధులు కేటాయించిన మహిళా ఉపాధ్యాయులకు సమీప మండలాల్లో విధులు కేటాయించాలని, రాకపోకలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలనికోరారు. ఎన్నికల సామగ్రిఅప్పగింతఅలస్యమవుతున్నందున మరుసటి రోజుఉపాధ్యాయులకు ఓడీ సౌకర్యం కల్పించాలని, విధుల్లో ఉన్నవారికి భోజన వసతి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్న ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు.ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ నాయక్, జిల్లా కార్యదర్శి అమర్ నారాయణరెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.



ఈ ఎన్నికల్లో తన మాతృ మూర్తి లక్ష్మీదేవమ్మను అఖండ మెజార్టీతో గెలిపించండి

■ తనకు ప్రజాసేవ చేసే అవకాశ భాగ్యం కల్పించండి ■ టిడిపి రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి కెఎన్ పల్లి సురేష్



మడకశిర, నవంబర్ 02,మనంన్యూస్: గుడిబండ మండలం కూటమి టిడిపి జడ్పీటీసీ అభ్యర్థి కెఎన్ పల్లి లక్ష్మీదేవమ్మను అఖండ మెజార్టీతో గెలిపించి తనకు ప్రజాసేవ చేసే భాగ్యం కల్పించాల్సిందిగా తెలుగుదేశం పార్టీ రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి కెఎన్ పల్లి సురేష్ మండల యావన్మశీది ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేసారు. ఇదే నెల 5న గురువారం జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా గుడిబండ జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన మాతృమూర్తి శ్రీమతి లక్ష్మీదేవమ్మ విజయం కోసం కెఎన్ పల్లి సురేష్ తన సతీమణి శ్రీమతితో కలసి సైనికుల్లా ఇంటింటా ప్రచారం చేస్తూ తమ రెండు చేతులను జోడించి నమస్కరిస్తూ ఓటర్ దేవుళ్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. టిడిపి ఆవిర్భావం నాటి నుండి నేటి వరకు తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతూ అష్ట కష్టాలు పడుతూ, ఆఖరికి వైసీపీ ప్రభుత్వ హయంలో అక్రమ పోలీసు కేసును ఎదుర్కొని టిడిపి కుటుంబసభ్యులకు అండగానిలుస్తుపార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నాకు ఈ ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ప్రతి ఒక్కరు దీవించాల్సిందిగా ఇంటింటా వెళ్లి ప్రచారం చేస్తూ సురేష్ అభ్యర్థిస్తున్నారు.సీఎంనారా చంద్రబాబు నాయుడు దీవెనలతో,మంత్రి నారాలోకేష్ బాబు ఆశీస్సులతో, ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, మండలంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణుల ప్రత్యేక కృషితో ఈఎన్నికల్లో కెఎన్‌పల్లిసురేష్‌తన మాతృమూర్తికి టిడిపి జడ్పీటీసీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన విషయం తెల్సిందే. గుడిబండ టిడిపి జడ్పీటీసీ అభ్యర్థి కెఎన్ పల్లి శ్రీమతి లక్ష్మీ దేవమ్మతో







పాటు 15మంది ఎంపీటీసీ అభ్యర్థుల గెలుపు కోసంఆదివారం గుడిబండ మండలంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, కూటమి నాయకులు తదితరులు కలసి విస్తృతంగా ఎన్నిక ప్రచారం నిర్వహిస్తూ సైకిల్ గుర్తుకు తమ విలువన ఓటువేసివేయించిఅఖండ మెజార్టీతో గెలిపించాల్సిందిగా వారు ప్రజలను కోరారు. ఏది ఏమైనను మంచికిమారుపేరు, కష్టంఅంటేకనికరించే అశీదరి వాడు కెఎన్ పల్లి సురేష్ మాతృమూర్తి శ్రీమతి లక్ష్మీదేవమ్మ జడ్పీటీసీగా గెలుపు దాదాపుగా ఖరారు అయినట్లేనని ప్రజలు చర్చించుకోవడం విశేషం.

విద్యార్థినులకు పూర్తి రక్షణ కల్పించాలి

■ మాదిగ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు జగ్గుల స్వతంత్ర కుమారి
■ గోపిక, లక్ష్మిలకు ప్రభుత్వ ఖర్చులతో మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్

అనంతపురం నవంబర్ 2 మనం న్యూస్ : ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుకునే విద్యార్థినులకు పూర్తిస్థాయి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైనే ఉందని మాదిగ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు జగ్గుల స్వతంత్ర కుమారి స్పష్టం చేశారు.ఇటీవల రాప్తాడు ఉన్నత పాఠశాలలో దుండగుడు హేమంత్ చేతిలో దాడులకు గురై బెంగళూరులో చికిత్స పొందుతున్న గోపిక తలారికి, అలాగే అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దళిత విద్యార్థిని లక్ష్మికి సంపూర్ణంగా కోలుకునేంత వరకు అయ్యే వైద్య ఖర్చులన్నింటినీ ప్రభుత్వమే భరించాలని డిమాండ్‌చేశారు. వారికి అత్యంత మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యాసంస్థల్లో ఇలాంటి దారుణాలు పునరావృతంకాకుండాఉండాలంటే ప్రతి పాఠశాలలోనూ కౌన్సిలింగ్ కేంద్రాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. సమాజంలో నిత్యం జరుగుతున్న సంఘటనలను వివరిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించాలని, వారిలో సానుకూల దృక్పథం పెంపొందేలా చైతన్యం తేవాలని కోరారు. ప్రభుత్వాలువెంటనేస్పందించి బడుల్లో విద్యార్థులకు పూర్తి భద్రత కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.



జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహణకు పిఓ అసిస్టెంట్ పిఓలకు శిక్షణ

అమరాపురం, నవంబర్ 02,మనంన్యూస్: ఇదే నెల 5న జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా ప్రొసిడింగ్, అసిస్టెంట్ ప్రొసిడింగ్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించినట్లు మండల ఎన్నికల రైటర్నిశీగ్ అధికారి సయ్యద్ హఫిజుల్లా తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలోని సమావేశ భవనంనందు సోమవారం మధ్యాహ్నం మండలంలో ఎన్నికల విధులకు హాజరు కానున్న పోలింగ్ ప్రొసిడింగ్, అసిస్టెంట్ ప్రొసిడింగ్ అధికారులకు పోలింగ్ నిర్వహణ పట్ల శిక్షణ నిర్వహించారు.ఎన్నికల రిటర్నింగ్ అధికారితో పాటు ఎంపీడీఓ డి. రామారావు, తహసీల్దార్ హనుమంతు ఆధ్వర్యంలో శిక్షణపట్ల అవగాహనకల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2వ ఎన్నికల శిక్షణ కార్యక్రమంలో భాగంగా పోలింగ్ నిర్వహణ పట్ల విధులు, నిబంధనలు పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిఓలు ఏపీఓలకు ఎన్నికల విధుల





గురించి వివరించారు స్పష్టంగా అవగాహన కల్పించారు.ఎన్నికల విధులు కేటాయించిన ఉపాధ్యాయులు అందరు ఇదే నెల 04న బుధవారం ఉదయం 7గంటలకు తప్పకుండ వారికీ కేటాయించిన మండలాలలో విధులకు హాజరు కావాలన్నారు.ఎన్నికలకు ముందు ఎన్నికల సమయంలో ఎన్నికల తర్వాత చేయాల్సిన విధుల గురించి వివరించారు.ప్రభుత్వ, ఎన్నికల కమిషన్ ఆదేశాలను తప్పకుండ పాటించి జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలు తప్పకుండ పాటించి సత్యసాయి జిల్లాకు మంచి పేరు తీసుకోని రావాలని వారు సూచించారు.ఈ కార్యక్రమం లో మాస్టర్ ట్రైనర్స్ టి గుమ్మన్న,విశ్వేశ్వర,ప్రభుత్వఉద్యోగస్తులు ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవ లక్ష్యం.. మండలాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుతాం..

ప్రచార పర్వంలో ఎంపీపీ అభ్యర్థి నీరుగంటి చంద్రశేఖర్



సోమందేపల్లి టౌన్ నవంబర్ 2 మనంన్యూస్ : ప్రజా సేవలో తరించా లని లక్ష్యంతోనే ప్రత్యక్ష రాజకీయాలలో అడుగుపెట్టామని, భవిష్యత్తులో సోముందేపల్లి మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చి దిద్దుతామని పట్టణ ఐదవ టిడిపి ఎంపీటీసీ, ఎంపీపీ అభ్యర్థి నీరు గంటి చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో సోమవారం పాపిరెడ్డిపల్లి, నల్లగొండ రాయినపల్లి, సాయి నగర్, చా కర్లపల్లి ప్రాంతాలలో కూటమి నాయకులతో కలిసి విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అడుగడుగునా నాయకులకు గణ స్వాగతం లభించింది. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ తెలుగుదేశం పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ భవిష్యత్తులో గ్రామాలను మరింత అభివృద్ధి పరుస్తామని వివరించారు. ప్రచార పర్వంలో కురుబ శ్రీరాములు, పట్టణ అధ్యక్షుడు వడ్డె సూరి, మాజీ ఎంపిటిసి కిష్టప్ప, చాకర్లపల్లి నారాయణస్వామి, కూటమి నాయకులు ఉన్నారు.



అభివృద్ధి జరగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి

జడ్పీటిసి అభ్యర్థి రామక్క నాగభూషణ్ రెడ్డి



సోమందపల్లి నవంబర్ 2 మనంన్యూస్ : మండల కేంద్రంలోని కొల్లకుంట ముద్దకుంట రూకలపల్లి గ్రామాలలో జెడ్పిటిసి అభ్యర్థి నాగభూషణ్ రెడ్డి సుడిగాల పర్యటన నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఇంటింటికి వెళ్లి పోటర్లను కలిసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు అదేవిధంగాగ్రామంలో జరిగిన ప్రచార పర్వంలో మహిళలు పెద్ద ఎత్తున వారికి స్వాగతం పలికి వైసిపి అభ్యర్థికి మద్దతుగా జేజేలు పలికారు. 2029 ఎన్నికలలో జగన్ ముఖ్యమంత్రి అవుతారని, అదే సందర్భంలో అత్యధిక ఎంపిటిసి స్థానాలు మండలంలో కైవసం చేసుకుని ఎంపిపి వైసిపి పార్టీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టీడీపీ నాయకులు ఎన్నికల ప్రచారం

సింగనమల నవంబర్ 2 మనంన్యూస్: మండలం పరిధిలోని లోలూరు ఎంపీటీసీ అభ్యర్థి నల్లనిశ్రీదేవి గెలుపుకోసం టీడీపీనాయకులు ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. గ్రామంలోని పర్యటిస్తూ ప్రజలను కలిసి అభ్యర్థికి మద్దతు ఇవ్వాలనికోరారు.ఇంటింటికీవెళ్లి సైకిల్‌గుర్తుకుఓటువేసిగెలిపిం చాలన్నారు. కార్యక్రమంలో బండికొండయ్య,చౌదరి,బ్యాళ్లగోపాల్,కరణంఓబులేష్ నాయు డు, డీలర్ నారాయణస్వామి, రమణ తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



మల్లినమడుగు పంచాయతీలో వైసీపీ నుండి టిడిపిలో చేరిక

– పార్టీ కండువావేసి టిడిపిలోకి ఆహ్వానించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి



రొళ్ల, నవంబర్ 02,మనంన్యూస్:
రొళ్ల మండలం, మల్లినమడుగు పంచాయతీలో వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరినట్లు మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎన్ గురుమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రొళ్ల కూటమి జడ్పీటీసీ అభ్యర్థి శ్రావణి, ఎంపీటీసీ అభ్యర్థులు గెలుపు కోసం సోమవారం కూటమి టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచా రంలో భాగంగా జీరిగేహళ్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు రంగనాథ్, కుమార్, కాలువేపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు రామేగౌడ్ కుమారుడు లోకేష్ తమ కుటుంబాలతో పాటు వైసీపీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరార న్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయ కత్వంలో జరుగుతున్న రాష్ట్ర అభివృద్ధి, మడకశిర నియో జకవర్గంలో ఎమ్మెల్యే యంయస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలనాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరి నట్లు చైర్మన్ గురుమూర్తి తెలిపారు. ఈ ఎన్నికల్లో టిడిపి జడ్పీటీసీ శ్రావణి, ఎంపీటీసీ అభ్యర్థుల విజయం కోసం తమవంతు పాటు పడుతామని టిడిపిలోచేరిననాయకులు తెలిపారు.ఈ కార్యక్ర మంలో ,టీడీపీఎంపీటీసీ అభ్యర్థి శ్రీరంగప్ప, నాయ కులు చిక్కన్న, రాజన్న, ఎం. శ్రీరంగప్ప, ఎం. జి.రంగనాథ్,నారాయణప్ప, రమేష్, యంజారప్ప, తదితరులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రజలతో మమేకమవుతూ..గంజే నాగరాజు..ఎన్నికల ప్రచారం

- కృష్ణాపురం గ్రామంలో ఇంటింటి ప్రచారం.. ముఖ్య అతిథిగా ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి



గార్లదిన్నె నవంబర్ 2 మనం న్యూస్ :
మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో సోమవారం సాయంత్రం కూటమి జడ్పీటీసీ అభ్యర్థి, జడ్పీ చైర్మన్ అభ్యర్థి గంజే నాగరాజు విస్తృతంగా ఎన్ని కల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి అనం తపురం జిల్లా ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటి మడుగు కేశవరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా గంజే నాగరాజు గ్రామంలోని ప్రజ లను నేరుగా కలుసుకుంటూ, వారి యోగక్షేమా లను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మమేకమవుతూ ఎన్నికల ప్రచారం కొనసాగిం చారు. గ్రామాల్లో నెలకొన్న స్థానిక సమస్యలు, మౌలిక వసతుల అవసరాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు.కూటమి ప్రభు త్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల్లో తనకు మద్దతుఇవ్వాలనిఅభ్యర్థించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపా యాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూపనిచేయాలనేలక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు ప్రచారంలో వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాండు టి ఎన్ టి యు సి రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాళ్ల నాగేంద్ర నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.



ఆడబిడ్డకు అవకాశం ఇవ్వండి..

యువతకు రాజకీయ భవిష్యత్ ప్రసాదించండి – సీసీ హరి



సోమందేపల్లి టౌన్ నవంబర్ 2 మనంన్యూస్ :
జరగనున్న ఎంపిటిసి ఎన్నికలలో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని, యువతకు రాజకీయ భవిష్యత్తు కల్పించాలని సోమందేపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి మాస్టర్ వీవర్ సిసి హరి పేర్కొన్నారు.స్థానిక ఎన్నికల పోలింగ్ దగ్గర పడటం తో ప్రచారం లో జోష్ పెంచి జోరుగా ముందుకు వెళ్తున్నారు కూటమి ఎంపీటీసీ అభ్యర్థులు. సోమవారం సాయంత్రం దుర్గానగర్ లో 1 వ ఎంపీటీసీ అభ్యర్థి సాయిలీల లవ్లీ సతీష్ తరుపున ప్రచారం చేసారు టీడీపీ నాయకులు సీసీ హరి, ఈ సందర్భంగా పలు ఇళ్లు తిరుగుతూ ఓటర్లని ఓటు అడిగారు.సాయిలీల మొదటి సారి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చింది అని, మన ఇంటి ఆడపిల్ల అనుకుని తనకు ఓటు వేయండి అని, జడ్పీటీసీ అభ్యర్థి జయంతి సిద్దలింగప్ప, ఎంపీపీ అభ్యర్థి నీరుగంటి చంద్రశేఖర్ ల సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని, 14 ఎంపీటీసీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి అని అన్నారు. ఈ ప్రచారంలోక్లస్టర్ ఇంచార్జ్ మద్దిలేటి బూత్ కన్వీనర్ నటరాజ ఆచారి పద్మనాభచారి మోహన్ కృష్ణ నారాయణస్వామి రామాంజనేయులు గంగాధర్ ఈశ్వర్ నారాయణ హరి జయ రాము ఈశ్వర్ నారాయణకృష్ణమూర్తిబొగ్గునరసింహులు రామంజి మైలర్ యాదవ్ కోతుల ప్రసాద్ రామాంజ నేయులు కృష్ణ చారి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన

అపోహలు వీడి, వ్యాధి నివారణకు జాగ్రత్తలు పాటించాలి



రాయదుర్గం, నవంబరు 2 మనంన్యూస్ :
స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సోమవారం విద్యార్థినులకు హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు సంచాలకుల ఆదేశాలు, అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నియం త్రణ విభాగం సూచనల మేరకు మాస్ ఎడ్యుకేషన్ అండ్ ఆర్గనైజేషన్ సొసైటీ ఆధ్వర్యంలో, కళాశాల ప్రధానాచార్యులు విజయభాస్కర్ సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు హెచ్ఐవీ వ్యాధి ఏ విధంగా సంక్ర మిస్తుంది, ఏయే మార్గాల ద్వారా సంక్రమించదు, వ్యాధి బారిన పడకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను వివరించారు. హెచ్ఐవీ బాధితులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందించే వైద్య సేవలు, మందుల కేంద్రాలు, చికిత్స సమయంలో పాటించే గోప్యత గురించి తెలియజేశారు. సమా జంలో హెచ్ఐవీపై ఉన్న అపోహలు, వివక్షతను తొలగించాల్సిన అవసరాన్ని వివరించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, లైంగిక వ్యాధులు, క్షయవ్యాధి, హెచ్ఐవీ చికిత్సకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పిం చారు. అవసరమైన సమాచారం, సలహాలు, వైద్య సేవల కోసం 1097 ఉచిత సహాయవాణి నంబరు ను సంప్రదించాలని సూచించారు. హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణ, నియంత్రణ చట్టం-2017లోనిముఖ్యమైననిబంధనలను వివరించారు. విద్యార్థినులు తమ సందేహాలను ఉపాధ్యాయులు, వైద్యసిబ్బందితో నిర్భయంగాచర్చించాలని, హెచ్ ఐవీ బాధితుల పట్ల వివక్ష చూపకుండా గౌరవం, ఆప్యాయత,సహకారంఅందించాలని నిర్వాహకులు సూచించారు.ఈ కార్యక్రమంలో మాస్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టు నిర్వాహకులు నీలకంఠ, ప్రాంతీయ ఆసుపత్రిఐసీటీసీ సలహాదారు కృష్ణ మూర్తి,ప్రధానా చార్యులు విజయభాస్కర్, అధ్యాప కులు జ్ఞానేశ్వర, క్షేత్రస్థాయి కార్యకర్త కె.సుధా, సహచర విద్యా బోధకులు సత్యమ్మ, లక్ష్మీదేవి, ఉషారాణి, వరలక్ష్మి, విద్యార్థినులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



ప్రజాసేవకు అంకితమవుతా..!

■ ప్రతి సమస్యనూ పరిష్కరించేందుకు కృషి చేస్తా ■ మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాను ■ చిలమత్తూరు టీడీపీ ఎంపీపీ అభ్యర్థి గీతమ్మ
■ ప్రచారంలో దూసుకుపోతున్న మహిళా అభ్యర్థి ■ బ్రహ్మరథం పడుతున్న ప్రజలు ■ భర్త సేవలూ గీతమ్మ విజయానికి సోపానాలే



చిలమత్తూరు, నవంబర్ 02, మనం న్యూస్ : ఇన్నాళ్ళూ వంటింటికి పరిమితమైన ఓ మహిళ. భర్త చాటున భార్యగా ఉంటూ తన భర్త చేస్తున్న ప్రజా సేవలను మరింత విస్తరించేందుకు తోడుగా నిలవాలని తలచింది. మరోవైపు నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలకృష్ణ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితురాలైంది. అదే సమయంలో మండల పరిషత్ అధ్యక్ష పీఠం బీసీ మహిళకు రిజర్వ్ కావడంతో.. చిలమత్తూరు మండల ప్రజలకు చేరువై, అభివృద్ధి సేవలు పంచుకునే అవకాశం వచ్చిందని భావించి, ఎన్నికల బరిలో నిలిచింది. ఆమె ఎవరో కాదు... స్థానిక సీనియర్ టీడీపీ నాయకుడు లక్ష్మీ నారాయణ యాదవ్ భార్య గీతమ్మ.

ప్రజా సేవే తమకు తెలిసిన వృత్తి : చిలమత్తూరు ఒకటవ సెగ్మెంట్ టీడీపీ ఎంపీటీసీగా పోటీ చేస్తున్న గీతమ్మ తమ కుటుంబానికి ప్రజా సేవే తెలిసిన వృత్తి అని కుండ బద్ధలు కొట్టి చెప్పారు. ఎంపీటీసీగా తనను గెలిపిస్తే ఎంపీపీగా ఎన్నికౌతానని, దాంతో ప్రజాసేవకు అంకితమై ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు ప్రజలతో ఉంటూ వారి క్షేమం కోసం పనిచేయాలని నిర్ణయించుకున్నానన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ సహకారంతో ప్రతి గ్రామంలో ఎంతో అభివృద్ధి జరుగుతోందని, ప్రతిచోట డ్రైనేజీలు, సిసి రోడ్లు, ప్రతి గ్రామానికీ రోడ్లు ఏర్పాటు చేయడం జరుగుతోందని చెప్పారు. ప్రజలు ఇబ్బంది పడకూడదని, ముందుగానే సమస్యలు ఎక్కడున్నాయో గుర్తించి, ఎమ్మెల్యే కార్యాలయం సహకారంతో వాటికి సత్వర పరిష్కారాలు చూపే ప్రయత్నం తన భర్త లక్ష్మీ నారాయణ యాదవ్ చేస్తున్నాడని పేర్కొంది. ప్రజలకు ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవడానికి, ఎమ్మెల్యే బాలకృష్ణతో కలిసి మరిన్ని సేవలను అందించటానికి ప్రజల్లోకి రావాలని భావించానని తెలిపింది. తాను ఎంపీపీగా ఎన్నికైన తర్వాత ప్రతి గ్రామాన్ని సందర్శించి ప్రజాసమస్యలన్నింటినీ గుర్తించి ఎమ్మెల్యే బాలకృష్ణ సహకారంతో వాటికి సత్వర పరిష్కారాలు చేపడుతానని, ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలను తమ సమస్యలుగా భావించి చర్యలు తీసుకుంటామని హామీతో చెప్పారు. మండలాన్ని అన్ని రకాలుగా ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతానని గీతమ్మ పేర్కొన్నారు. మండల ప్రజల ఆదరాభిమానాలు తనపై చూపి ఎన్నికల్లో గెలిపించాలని కోరారు.

ప్రచారంలో దూసుకుపోతున్న గీతమ్మ : ఎన్నికల







ప్రచారంలో టిడిపి ఎంపీపీ అభ్యర్థి గీతమ్మ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రతి గడపకూ వెళ్లి ప్రజలతో మమేకమవుతోంది. రాజకీయాలకు అతీతంగా ఒక చెల్లిగా, ఒక అక్కగా, ఒక కూతురిగా ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లతో ఓటును అభ్యర్థిస్తోంది. ఈ సందర్భంగా ఆమె రాకను ఓటర్లు ఆడపడుచుగా వచ్చినట్లుగా భావించి తిలకాన్ని దిద్ది స్వాగతం పలుకుతున్నారు. మహిళలతో ముచ్చటిస్తూ వారికి అన్ని విషయాల్లో అండగా ఉంటానని హామీ ఇస్తున్నారు. ప్రతి ఒక్కరినీ ప్రేమతో పలకరిస్తూ తనకు ఓటు వేసి గెలిపించాలని కోరుతోంది. ఈ ప్రచార కార్యక్రమంలో ఆమెకు ప్రజల నుంచి భారీ స్పందన వస్తోంది. ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఆమెకు బ్రహ్మరథం పడుతున్నారు. మహిళలు పూలమాలతో సత్కరిస్తూ తన తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ఆమె వెంట ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆమెకు మద్దతుగా ఓట్లను అభ్యర్థిస్తున్నారు.

భర్త సేవలే గీతమ్మ విజయానికి సోపానాలు : ఈ ఎన్నికల్లో టిడిపి ఎంపీపీ అభ్యర్థి గీతమ్మ విజయానికి ఆమె భర్త లక్ష్మీనారాయణ యాదవ్ ప్రజాసేవ కార్యక్రమాలే సోపానాలుగా మారుతున్నాయి. లక్ష్మీనారాయణ యాదవ్ టిడిపిలో సీనియర్‌నాయకుడు.ఆయనపార్టీకి విధేయుడుగాఉంటూ ఎమ్మెల్యేబాలకృష్ణఆదేశాలను తూచా పాటిస్తూవస్తున్నాడు.ప్రజాసేవకుఅంకితమై,గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి అనుక్షణం పనిచేస్తున్నాడు. మండలంలో సమస్య ఎక్కడ వచ్చినా పరిష్కారానికి కావాలంటే ప్రతి ఒక్కరికి వెంటనే గుర్తు వచ్చేది లక్ష్మీనారాయణ యాదవ్. గ్రామాల్లో ఏ సమస్య వచ్చినా ప్రజలు అధికారులకంటే ముందుగా లక్ష్మీ నారాయణయాదవ్‌కే చెప్పే స్థాయికి చేరుకున్నారు. సత్వర పరిష్కారం చూపి, ప్రజల మనిషిగా మారిపోయాడు. ఆయనకుప్రజలతోసంబంధాలుబాగా బలపడ్డాయి.కొన్నిళ్ళ గాఆయనచేసినప్రజాహిత కార్యక్రమాలుఇప్పుడు ఎంపీపీ గా ఎన్నిక కాబోతున్న అతని భార్య గీతమ్మ విజయానికి సోపానాలుగా మారు తున్నాయడంతో అతిశయోక్తి లేదు.

రంగారెడ్డి గెలుపు...నల్లేరు మీద నడకే..!

○ జడ్పీటీసీ గెలుపు అందున పెద్దనపల్లి రంగారెడ్డి ○ జర్నలిస్ట్‌గా ప్రజా జీవితంలోకి పయనం ○ విద్యావంతుడిగా సుపరిచితుడు ○ పార్టీ కోసం ప్రభుత్వ ఉద్యోగం త్యాగం ○ కలిసి వస్తున్న సుధీర్ఘ రాజకీయ అనుభవం





చిలమత్తూరు, నవంబర్ 02, మనంన్యూస్ : ఆయన ఒక సామాన్య వ్యక్తి. వ్యవసాయమే జీవనధారంగా ఉన్న రైతు కుటుంబ సభ్యుడు. ఉన్నత చదువులు చదువుకున్నాడు. ప్రజా సేవ చేయాలని ఉద్దేశంతో జర్నలిస్ట్ మారడు. ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకున్నాడు. రాజకీయంగా సేవ చేయడానికి అవకాశం కలిగింది. మధ్యలో తాను చదివిన చదువుకు ప్రభుత్వ ఉద్యోగం వచ్చింది. అయితే అప్పటికే కష్ట కాలంలో ఉన్న పార్టీకి వెన్నెముఖగా ఉండడంతో... ఉద్యోగం త్యాగం చేసి నమ్ముకున్న పార్టీకి అంకితమయ్యాడు. ఈ సేవలు గుర్తించిన ఎమ్మెల్యే బాలకృష్ణ ఆయనకు జడ్పీటీసీగా అవకాశం కల్పించాడు. తనదైన శైలిలో అందరినీ సమన్వయం చేసుకోవడమే కాకుండా ప్రచారంలో దూసుకుపోతూ.. విజయానికి చేరువవుతున్న అభ్యర్తె పెద్దన్నపల్లి రంగారెడ్డి.

జర్నలిస్ట్‌గా ప్రజా జీవితంలోకి తొలి అడుగు : 21వ శతాబ్దం తొలి రోజుల్లో మండలంలో క్లిష్ట పరిస్థితులు. వ్యవసాయమే ప్రజలందరి జీవనధారం. సేద్యం గిట్టుబాటు కాకపోవడం, చదివిన చదువులకు ఉద్యోగాలు లేకపోవడంవంటి పరిస్థితుల్లో ప్రజా సేవకు ఉన్న ఏకైక మార్గం జర్నలిస్ట్ గా మారడం. అదే మార్గాన్ని రంగారెడ్డి ఎంచుకున్నాడు. అప్పటి ప్రముఖ పత్రికల్లో విలేకరిగా మారి, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చాడు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారులకు తోడ్పడ్డాడు. ఆనతి కాలంలోనే మండల పరిధిలో రియల్ ఎస్టేట్ పుంజుకోవడంతో రైతుల కొత్త కష్టాలు తీర్చడంలో తనవంతు సహాయపడ్డాడు. దీంతో మండల ప్రజలకు సపరిచితుడయ్యాడు.

ప్రభుత్వ ఉద్యోగం త్యాగం చేసిన విద్యావంతుడు: 90 లలో ఉన్నత చదువులు చదివిన రంగారెడ్డి, అప్పట్లో ఉపాధ్యాయ ఉద్యోగాల అవకాశం ఎక్కువగా ఉండడంతో బీఈడీ కూడా పూర్తి చేశాడు. జర్నలిస్ట్ గానే వృత్తి చేస్తూ ప్రభుత్వ టీచర్ ఉద్యోగానికి ప్రయత్నించాడు. 1998లో ప్రభుత్వ ఉద్యోగం వచ్చినట్టే వచ్చి చేజారిపోయింది. అప్పటి డీయస్సీ టీచర్ నియామకాలు కోర్టు పరిధిలోకి వెళ్లాయి. జర్నలిస్ట్ గా ఉన్న రంగారెడ్డికి తెలుగుదేశం పార్టీలో ఎదగడానికి అవకాశం లభించింది. పార్టీలో ఒక్కో మెట్టు దాటుకొంటూ మండల కన్వీనర్ స్థాయికి వెళ్లి, పార్టీకి వెన్నెముఖగా మారాడు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం 98 డీయస్సీ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వ డంతో, ఆ లిస్ట్ లో రంగారెడ్డి కూడా ఉన్నాడు. అయితే ఆ ఉద్యోగంలో జాయిన్ అయినా, సంతృప్తి నివ్వకపోవడంతో టీడీపీలో మళ్ళీ యాక్టివ్ అయ్యాడు. కూటమి పార్టీల 2024 ఎన్నికల గెలుపులో నియోజకవర్గ పరిధిలో ప్రధాన పాత్ర పోషించాడు.

కలిసొచ్చిన సుధీర్ఘ రాజకీయ అనుభవం : చదువులు పూర్తి అయినప్పటినుంచి ప్రజా క్షేత్రంలో ఉండడంతో మండలప్రజల సమస్యలపై రంగారెడ్డికి పూర్తి అవగాహన కలిగింది. జర్నలిస్ట్‌గా,టీడీపీ కార్యకర్తగా ప్రజా సమస్యలను దగ్గరుండి పరిశీలించాడు. దీంతో మంచి రాజకీయ అనుభవం సాధించాడు. సమస్యలను పరిష్కరించేందుకు





చాకచక్య నైపుణ్యాన్ని ప్రదర్శించడంలో రాటుదేలాడు. టీడీపీ కష్టకాలంలో పార్టీని ముందురుండి నడిపించాడు. వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి పార్టీకి అంకితమవడాన్ని గుర్తించిన ఎమ్మెల్యే బాలకృష్ణ రంగారెడ్డిని ఉన్నత స్థానానికి చేర్చడానికి జడ్పీటీసీగా అవకాశం కల్పించాడని పార్టీ నాయకులు పేర్కొంటున్నారు.

తనదైన శైలిలో పరిస్థితులను చక్కపెడుతున్న అభ్యర్థిత్వం : స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో మండల పరిధిలో పార్టీ నాయకులను ఏకతాటిపైకి తీసుకురావడంలో సఫలీకృతైనా రంగారెడ్డి, జడ్పీటీసీగా తన అభ్యర్థిత్వం ఖరారైనప్పటినుంచి తనదైన శైలిలో పార్టీ నాయకులను, కార్యకర్తలను ముందుకు నడుపుతున్నాడు. ప్రతి క్షణం పర్యవేక్షిస్తూ, పార్టీకి సమస్య ఉన్నచోట ప్రత్యక్షమై చక్కదిద్దుతున్నాడు. ప్రమాదంలో తన చేతికి గాయాలైనా విశ్రాంతి తీసుకోకుండా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నాడు. ప్రజలందరినీ కలుసుకుంటూ గెలుపుకు సహకరించాలని అభ్యర్థిస్తున్నాడు. అన్నీ సవ్వంగా ఉండడంతో జడ్పీటీసీగా రంగారెడ్డి గెలుపు నల్లేరు మీద నడకే అనడంలో అతిశయోక్తి కాదు.

పాపిరెడ్డి పల్లి సాయి నగర్‌లో ఎంపీపీ అభ్యర్థి గోవిందమ్మ గారి శ్రీనివాసులు విస్తృత ప్రచారం

ఫ్యాను గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి



సోమందపల్లి నవంబర్ 2 మనంన్యూస్ : మండల కేంద్రమైన సోమందపల్లిలోని పాపిరెడ్డి పల్లి సాయి నగర్‌లో సోమవారం వైఎస్ఆర్సిపి ఎంపీపీ అభ్యర్థి గోవింద గారి శ్రీనివాసులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగత ప్రభుత్వ వైఎస్ఆర్సిపి హయంలో అందించిన సంక్షేమ పథకాలు మళ్లీ అందాలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావలసిన ఎంతైనాఉందన్నారు కాబట్టి 14 ఎంపీటీసీలు జడ్పీటిసి అభ్యర్థులను మద్దతు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ నరసింహమూర్తి రవీంద్రారెడ్డి పృధ్వి రామంజి వైకాపా నాయకులు పాల్గొన్నారు

అమరాపురం వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థి హలుకురు కాంతరాజును అఖండ మెజార్టీతో గెలిపించండి

- ఇంటింటా ప్రచారంలో హలుకూరు ఆకాష్ గౌడ



అమరాపురం, నవంబర్ 02,మనంన్యూస్: ఇదే నెల 5న గురువారం జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో అమరాపురం మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న హలుకూరు కాంతరాజును అఖండ మెజార్టీతో గెలిపించి ప్రజాసేవ చేసే భాగ్యం కల్పించాల్సిందిగా కాంతరాజు కుమారుడు హలుకూరు ఆకాష్ గౌడ ప్రజలను అభ్యర్థించాడు. మండల కేంద్రమైన అమరాపురం పట్టణంలో వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకాష్ గౌడ మాట్లాడుతూ అమరాపురం మండలం అన్ని విధాలుగాఅభివృద్ధి చెందాలంటేఈ ఎన్నికల్లో జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీచేస్తున్న హలుకురు కాంతరాజు, అమరాపురం ఎంపీటీసీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న తిప్పేస్వామి,గాదిరప్పలతో పాటు 16మంది వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థుల ఫ్యాన్ గుర్తుకుతమఅమూల్యమైన ఓటువేసి,వేయించిఅఖండమెజార్టీతో గెలిపించాల్సిందిగా వైసీపీశ్రేణులుప్రజలనుఅభ్యర్థిశేచారు. ఈ కార్యక్రమంలో అమరాపురం ఎంపీటీసీఅభ్యర్థులు తిప్పేస్వామి,గాదిరప్ప, వైసీపీయూత్స్‌అధ్యక్షుడు మల్లికార్జున,నాయకులు, మహిళలు, జగనన్న సైనికులు, ప్రజలు పాల్గొన్నారు.



రొళ్ల ఎంపీటీసీ 2 బీజేపీ అభ్యర్థి హనుమంతరాయుడు కూటమి టిడిపి అభ్యర్థి గెలుపుకు కృషి

- టిడిపి మండల కన్వీనర్ ఈరన్న



రొళ్ల, నవంబర్ 02,మనంన్యూస్: ఇదే నెల 5న గురువారం జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా రొళ్ల ఎంపీటీసీ 2 స్థానం నుండి బీజేపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న హనుమంతరాయుడు కూటమి టిడిపి అభ్యర్థి రామచంద్రప్ప గెలుపు కోసం కృషి చేయనున్నట్లు రొళ్ల టిడిపి మండల కన్వీనర్ జికె ఈరన్న తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రొళ్ల ఎంపీటీసీ 2స్థానం బీజేపీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన రొళ్ల వడ్రహట్టికి చెందిన హనుమంతరాయుడు తన సొంత గూటికి టిడిపి నాయకులు, కార్యకర్తల సమక్షంలో టిడిపిలో చేరడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో కూటమి టిడిపి అభ్యర్థి రామచంద్రప్పకు మద్దతు ప్రకటించడంతో పాటు అతని గెలుపుకు తనవంతుబాధ్యతగా పాటుపడుతానని హనుమంతరాయుడు ప్రకటించడం విశేషం. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసి రాష్ట్ర డైరెక్టర్ రొళ్ల కొండ రామకృష్ణ,టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్ట పోలీసు భద్రత



- అనంతపురంతో పాటు తాడిపత్రి, గుంతకల్లు, గుత్తి, కళ్యాణదుర్గం, రాయదుర్గం పట్టణాల్లో విస్తృత భద్రతా ఏర్పాట్లు
- కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థ... అనుమతి ఉన్నవారికే ప్రవేశం
- కేంద్రాల్లోకి వెళ్లే ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేయాలి
- పోలీస్ యాక్ట్ 30, సెక్షన్ 144 అమలులో ఉంటాయి
- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు
- జిల్లా ఎస్పీ పి.జగదీష్

అనంతపురం, నవంబర్ 02 మనం బ్యూరో: అనంతపురం జిల్లాలో రేపు జరగనున్న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. అనంతపురంతో పాటు తాడిపత్రి, గుంతకల్లు, గుత్తి, కళ్యాణదుర్గం, రాయదుర్గం పట్టణాల్లోని కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పోలీసు అధికారులను ఆదేశించారు.

కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత: కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రతి ప్రవేశ ద్వారం వద్ద నిరంతర నిఘా ఉంచాలి. ఎన్నికల అధికారులు జారీ చేసిన గుర్తింపు కార్డులు, అనుమతి పత్రాలు ఉన్నవారిని మాత్రమే కేంద్రాల్లోకి అనుమతించాలి. అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లు, కౌంటింగ్ ఏజెంట్ల గుర్తింపు కార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే లోపలికి పంపాలి.

సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిరంతర నిఘా:కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు, పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా కూడా నిఘా కొనసాగిస్తూ అనుమానాస్పదకదలికలనుగుర్తించాలని సూచించారు.సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు బృందాలతో పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు.

కేంద్రాల్లోకి వెళ్లే ప్రతి ఒక్కరినీ తనిఖీ చేయాలి:కౌంటింగ్ కేంద్రాల్లోకి ప్రవేశించే ప్రతి ఒక్కరినీ మెటల్ డిటెక్టర్లు, హ్యాండ్‌హెల్డ్ డిటెక్టర్ల ద్వారా తనిఖీ చేయాలి. బ్యాగులు, ఇతర వస్తువులనుక్షుణ్ణంగాపరిశీలించాలి. ఆయుధాలు, పదునైన వస్తువులు, నిషేధిత వస్తువులను ఎట్టి పరిస్థితుల్లోనూలోపలికి అనుమతించరాదు. మొబైల్ ఫోన్లు, కెమెరాలు,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల విషయంలో ఎన్నికలసంఘంమార్గదర్శకాలు,రిటర్నింగ్ అధికారి ఆదేశాలను తప్పనిసరిగా అమలు చేయాలి.

కౌంటింగ్ ప్రక్రియకు ఆటంకం కలిగించరాదు: కౌంటింగ్ హాళ్లలోకి అనుమతి లేని వ్యక్తులు ప్రవేశించకుండా చూడాలి. కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్ల మధ్య ఎలాంటి వాగ్వాదాలు, వివాదాలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలి. ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. కౌంటింగ్ ప్రక్రియకు ఎలాంటి ఆటంకం కలగకుండా పోలీసు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలి.

కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో ప్రత్యేక నిఘా:కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి అనవసర వ్యక్తుల రాకపోకలను నియంత్రించాలి. గుంపులుగా గుమిగూడకుండా చర్యలు తీసుకోవాలి. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు బృందాలతో నిఘా ఏర్పాటు చేయాలి. అవసరమైన చోట రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, రిజర్వ్ బలగాలను అందుబాటులో ఉంచాలి. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాలి.

విజయోత్సవాల పేరుతో నిబంధనల ఉల్లంఘన చేస్తే చర్యలు: కౌంటింగ్ ఫలితాల అనంతరం విజయోత్సవాల పేరుతో ర్యాలీలు, ఊరేగింపులు, బాణసంచా కాల్చడం, డీజేలు ఏర్పాటు చేయడం వంటి చర్యలకు సంబంధించి అమల్లో ఉన్న ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలి. ప్రత్యర్థి పార్టీల కార్యకర్తలను రెచ్చగొట్టడం, కక్షసాధింపు చర్యలకు పాల్పడటం, గొడవలు సృష్టించడం వంటి వాటిని సహించేది లేదు.

పోలీస్ యాక్ట్ 30, సెక్షన్ 144 అమలు... ఆయా మున్సిపల్ పట్టణాల్లో పోలీస్ యాక్ట్ 30, సెక్షన్ 144 అమలులో ఉంటాయి. నిబంధనలను ఉల్లంఘిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు, తప్పుడు ప్రచారాలు, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించేది లేదు.

ప్రజలు సంయమనం పాటించాలి: ఎన్నికల్లో గెలుపోటములను ప్రజాస్వామ్య స్ఫూర్తితో స్వీకరించాలి. రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు, కార్యకర్తలు, ప్రజలు సంయమనం పాటిస్తూ పోలీసులకు సహకరించాలి. జిల్లాలో శాంతియుత వాతావరణంకొనసాగించేందుకుప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్

అనంతపురం, కలెక్టరేట్ నవంబర్ 02 మనంన్యూస్ : అనంతపురంనగరంలోనిఎస్ఎస్బిఎన్ కళాశాలలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ సి .విష్ణు చరణ్ సోమవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు తో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి సీసీటీవీ ల ద్వారా క్షేత్రస్థాయిలో ఆయా స్ట్రాంగ్ రూములు మరియు కౌంటింగ్ కేంద్రాలను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రేపటి రోజున జరగనున్న కౌంటింగ్ ప్రక్రియలో సమయ పాలన ,సమన్వయంతో పారదర్శకంగా విధులను సమర్థవంతంగా పూర్తి చేయాలని ముఖ్యంగా కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగే విధంగా సంబంధిత శాఖ అధికారులు అవసరమైన మేరకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. అలాగే ఓట్ల లెక్కింపు సమయంలో బ్యాలెట్ బాక్సులను క్రమబద్ధంగా తరలించడానికి చర్యలు తీసుకోవాలని కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొనే ఉద్యోగ సిబ్బంది ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా జాగ్రత్తగా కౌంటింగ్ నిర్వహణ విధులను నిర్వర్తించాలని అలాగే పోలీసు భద్రత చర్యలపై ప్రత్యేక దృష్టిని సారించాలని జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్



స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డిపిఓ ఓంకార్, మున్సిపల్ ఇంజనీర్ షాకీర్ తదితరులు పాల్గొన్నారు. ఆ తర్వాత తాడిపత్రి పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ సెంటర్ ను జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగే విధంగా అధికారులకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు.

మండల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యానికి ప్రాధాన్యత ఇస్తాం

బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిందనూరు నాగరాజు



రాయదుర్గం నవంబర్ 2 మనంన్యూస్ : రాయదుర్గం, నియోజకవర్గంలోని డి.హిరేహాల్ మండల సమగ్ర అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యానికి ప్రాధాన్యత ఇస్తామని బహుజన సమాజ్ పార్టీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింధనూరు నాగరాజు పేర్కొన్నారు.మండలపరిషత్ప్రాదేశిక నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వీ.ఎం. రామాంజనేయులుకు ప్రజలు తమ అమూల్యమైన ఓటును ఏనుగు గుర్తుపై వేసి ఆశీర్వదించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా రామాంజనేయులు పనిచేస్తారని తెలిపారు. తాగునీటి సమస్య, పారిశుద్ధ్యం, వీధి దీపాల ఏర్పాటు వంటి కనీస అవసరాల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తారని చెప్పారు. ఎన్నికల్లో గెలిచిన అనంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై నిరంతరం పోరాటంసాగిస్తారనివివరించారు.ప్రస్తుత పాలనలో ఇసుక అక్రమ రవాణా, గనుల తవ్వకాల వ్యవహారాలు పెరిగిపోయాయని ఆయన ఆరోపించారు. ప్రకృతి సహజ వనరులను పరిరక్షించడం, ప్రజల ఆస్తులను కాపాడటం బహుజన సమాజ్ పార్టీ నాయకుల బాధ్యతగా భావిస్తామని పేర్కొన్నారు. ప్రజాసమస్యలను పట్టించుకోకుండా అన్యాయాలు, అక్రమాలకు పాల్పడే నాయకులను ఎన్నుకుంటే చివరికి నష్టపోయేది ప్రజలేనని అన్నారు. నిజాయితీ, నిబద్ధతతో ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వస్తున్న రామాంజనేయులు అభ్యర్థిత్వాన్ని ప్రజలు పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని సింధనూరు నాగరాజు కోరారు. మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సహజ వనరుల పరిరక్షణకు సంబంధించిన అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు.



సుగంధ, ఔషధ మొక్కల సాగుకు శ్రీ సత్యసాయి జిల్లాలో శ్రీకారం

- 1,500 హెక్టార్లలో సాగు విస్తరణకు కలెక్టర్ కార్యాచరణ

- ఆసక్తిగల రైతులు, అనువైన భూములను గుర్తించాలి.. రెండు రోజుల్లో సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేయాలి



పుట్టపర్తి, నవంబర్ 2 మనం న్యూస్ : సంప్రదాయ పంటలతో పాటు రైతులకు అదనపు ఆదాయ అవకాశాలను కల్పించే సుగంధ, ఔషధ మొక్కల సాగుపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. శ్రీ సత్యసాయి జిల్లాలో సుమారు 1,300 నుంచి 1,500 హెక్టార్ల విస్తీర్ణంలో సుగంధ, ఔషధ మొక్కల పెంపకాన్ని చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఈ సాగును ప్రోత్సహించేందుకు జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అధ్యక్షతన సోమవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు సీఈవో చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భారత ప్రభుత్వ సహకారంతో అమలు చేయనున్న ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పెద్ద ఎత్తున సుగంధ, ఔషధ మొక్కల సాగును అభివృద్ధి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఇందుకోసం వివిధ శాఖలకు నిర్దిష్ట సాగు లక్ష్యాలను కేటాయించారు. అటవీ శాఖకు 200 హెక్టార్లు, సామాజిక అటవీ విభాగానికి 200 హెక్టార్లు, ఉద్యానవన శాఖకు 200 హెక్టార్లు, వ్యవసాయ శాఖకు 200 హెక్టార్లు, పట్టు పరిశ్రమ శాఖకు 50 హెక్టార్లు, డ్వామాకు 600 హెక్టార్ల సాగు బాధ్యతలను నిర్దేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ.. సుగంధ, ఔషధ మొక్కల సాగుపై ఆసక్తి కలిగిన రైతులను, అనువైన భూములను ఆయా శాఖల అధికారులు వెంటనే గుర్తించాలని ఆదేశించారు. ముఖ్యంగా అటవీ ప్రాంతాలకు ఆనుకుని ఉన్న భూములను ఈ సాగుకు ప్రాధాన్యతగా ఎంపిక చేయాలని సూచించారు. శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, రైతుల వివరాలు సేకరించాలని తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాలకు సంబంధించి రెండు రోజుల్లోగా సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారు చేసి సమర్పించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.



జిల్లాలో సుగంధ, ఔషధ మొక్కల సాగు విస్తరణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డీఎఫ్‌వో చక్రపాణి, సోషల్ ఫారెస్ట్రీ డీఎఫ్‌వో శ్రీనివాసులు, ఉద్యానవన శాఖ అధికారి జయకుమార్, వ్యవసాయ శాఖ అధికారి కృష్ణయ్య, డ్వామా పీడీ విజయప్రసాద్, సెరికల్చర్ జేడీ శోభారాణి, మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు సీఈవో చంద్రశేఖర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు జగన్.. హామీల అమలులో కూటమి విఫలం

- గోరంట్ల మండలంలో వైసీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా చరణ్ రెడ్డి విస్తృత ప్రచారం

-- జడ్పీటీసీతో పాటు మండలంలోని అన్ని ఎంపీటీసీ స్థానాల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి

- 2029లో వైసీపీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుంది.. చరణ్ రెడ్డి ధీమా





గోరంట్ల నవంబర్ 2 మనం న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. వైఎస్సార్సీపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఓటర్లను కలుస్తున్నారు. ఇందులో భాగంగా గోరంట్ల మండల జడ్పీటీసీ అభ్యర్థితో పాటు వెంకటరమణపల్లి, బూదిలి పంచాయతీల ఎంపీటీసీ అభ్యర్థులకు మద్దతుగా మాజీ మంత్రి, జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ భర్త చరణ్ రెడ్డి స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ పార్టీ అభ్యర్థులకు మద్దతు కోరారు. ఈ సందర్భంగా చరణ్ రెడ్డి మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటి ముంగిటకే చేర్చారని పేర్కొన్నారు. ఇచ్చిన హామీల్లో సుమారు 90 శాతం అమలు చేసి, సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల పేరుతో ఎన్నో ఆశలు కల్పించి అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు ఏదో చేశామని చెబుతూ మళ్లీ ప్రజల ముందుకు వస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రజలు కళ్లబొల్లి మాటలకు మోసపోకుండా గత పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రస్తుత పరిస్థితులతో బేరీజు వేసుకోవాలని సూచించారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావాలని, 2029లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందన్న ధీమా వ్యక్తం చేశారు.

గోరంట్ల మండలంలో జడ్పీటీసీ అభ్యర్థితో పాటు మండల పరిధిలోని అన్ని ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేస్తున్న వైఎస్సార్సీపీ అభ్యర్థులందరికీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని అన్ని స్థానాల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లోలూరు గ్రామంలో టీడీపీ నాయకులు ఎన్నికల ప్రచారం

సింగనమల నవంబర్ 2 మనం న్యూస్: మండలం పరిధిలోని లోలూరు ఎంపీటీసీ అభ్యర్థి నల్లని శ్రీదేవి గెలుపు కోసం టీడీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని పర్యటిస్తూ ప్రజలను కలిసి అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బండి కొండయ్య, చౌదరి, బ్యాళ్ల గోపాల్, కరణం ఓబులేష్ నాయుడు, డీలర్ నారాయణస్వామి, రమణ తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



రికెర పంచాయతీ అభివృద్ధికి అవకాశం కల్పించండి..

ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించండి - అర్చన రవి



హిందూపురం (మనం న్యూస్) నవంబర్ 02. హిందూపురం మండలం కిరికెర పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అర్చన రవిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు.సోమవారం తనను కలిసిన విలేకరులతో అర్చన రవి మాట్లాడుతూ.. కిరికెర-1 ఎంపీటీసీ పరిధిలోని కిరికెర, వినాయక నగర్, సెరికల్చర్ కాలనీ, సర్కార్ కాలనీ, ఐటీఐ కాలనీ, భరత్ నగర్, జగనన్న లేఅవుట్ ప్రాంతాల్లో సుమారు 3,200 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. గతంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో వార్డు మెంబర్‌గా పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అనుభవం తనకు ఉందన్నారు. తన భర్త రవితో కలిసి కాంగ్రెస్ పార్టీ కాలం నుంచి రాజకీయాల్లో కొనసాగుతూ ప్రజా సేవలో ఉన్నామని పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అనంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. తనను ఎంపీటీసీగా గెలిపిస్తే కిరికెర ఎంపీటీసీ పరిధిలో సీసీ రోడ్లు, మురుగునీటి కాలువలు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని పేర్కొంటూ, ఓటర్లు తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి తనను గెలిపించాలని అర్చన రవి విజ్ఞప్తి చేశారు.

సంతేబిదనూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ విస్తృత ఎన్నికల ప్రచారం





హిందూపురం (మనం న్యూస్) నవంబర్ 02: హిందూపురం మండలం సంతేబిదనూరు గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చౌళూరు మధుమతిరెడ్డి ప్రచారంలో పాల్గొని పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా హిందూపురం రూరల్ మండల జెడ్పీటీసీ అభ్యర్థి పి.సావిత్రమ్మతో పాటు సంతేబిదనూరు గ్రామ ఎంపీటీసీ అభ్యర్థి మహబూబ్ జాన్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. పార్టీ అభ్యర్థులకు ప్రజలు తమ అమూల్యమైన ఓటును వేసి విజయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ప్రజల మద్దతు తెలిపి గెలిపించాలని కోరుతూ గ్రామంలోని పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు జిలాన్ బాషా, ఫక్రుద్దీన్, బాబాజాన్, షహీజాన్, శ్రీరాములు, చాంద్ బాషా, పీర్ భక్తర్, ఆనందప్ప, రాజసుమన్, లోకేష్ రెడ్డి, చంద్ర, శివ, తిమ్మారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జోరుగా సాగుతున్న కూటమి

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం

- ప్రచారంలో పాల్గొన్న యువనాయకుడు అవినాష్

- టీడీపీలో చేరిన 11 వైసీపీ కుటుంబాలు



కళ్యాణదుర్గం 02 సెప్టెంబర్ మనం న్యూస్ : రూరల్ మండల కూటమి జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల ఎన్నికల ప్రచారం మండల పరిధిలోని మల్లిపల్లి జోరుగా సాగుతోంది ప్రచారానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనలతో నేడు యువ నాయకుడు దేవినేని అవినాష్ పాల్గొన్నారు.ప్రచారం కోసం టీడీపీ నాయకులతో కలసి విచ్చేసిన ఆయనకు గ్రామస్థులు, టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు..ఈ సందర్భంగా అవినాష్ సమక్షంలో 11 వైసీపీ కుటుంబాలు సూర్య నారాయణ రావు, గొల్ల శ్రీనివాసులు, గొల్ల వెంకటేష్, ఊరుగొల్ల నాగార్జున, చాకలి తిప్పేస్వామి,గొల్ల శివలింగ, గొల్ల రాంబాబు, గొల్ల తిప్పేస్వామి, గొల్ల తిప్పన్న, మాదిగ ఎర్రిస్వామి, మాదిగ మల్లికార్జున పార్టీని వీడి పసుపు కండువాలు వేసుకుని తెలుగుదేశం పార్టీలోకి చేరారు..ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని అందుకు ఈ నెల 05న జరిగే ఎన్నికల్లో కూటమి జడ్పీటీసీ అభ్యర్థి గోళ్ళ లక్ష్మీ వెంకటేష్ కి, ఎంపీటీసీ అభ్యర్థి సింధు శ్రీ అనిల్ చౌదరి సైకిల్ గుర్తుకు ఓటేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

మంచము గుర్తుకు ఓటు వేయండి మంచి అభివృద్ధి చేసి చూపిస్తా

- అమదగూరు ఎంపీటీసీ స్వతంత్ర అభ్యర్థి రవి చంద్ర



అమదగూరు నవంబర్ 2 (మనం న్యూస్): మండల కేంద్రంలో.ని ఎంపీటీసీ స్వతంత్ర అభ్యర్థిగా రవిచంద్ర ఎన్నికల ప్రచారంలో జోరుగా గ్రామాలలోని ఓటర్లను ఇంటింటి ప్రచారంలో భాగంగా తనకు ఒకసారి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తూ అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని ఓటర్లను కోరుతున్నారు కొత్తపల్లి అమదుగులు తదితర గ్రామాలలో జోరుగా ప్రచారం చేస్తూ ఓటర్లను ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు ఒకసారి ఓటు వేసి చూపించండి మండలంలోని అనేక రకాలై సమస్యల పైన అవగాహన ఉన్నది త్రాగునీరు విద్యుత్ దీపాలు పారిశుధ్యం తదితర అంశాల పైన అధికారులతో సమన్వయం చేసుకొని మంచి అభివృద్ధి పనులను చేస్తానని ఓటర్లను ఒకసారి ఛాన్స్ ఇవ్వాలని అమదుగూరు మండలం ఎంపీటీసీ అభ్యర్థిపెద్దగుట్లపల్లి రవిచంద్ర ఓటర్లను కోరుతున్నారు.

జంబుగుంపలలో జనసంద్రమై కదిలిన పసుపు సైన్యం..



-ప్రతి గడపకు టీడీపీ అభ్యర్థులు.
- అడుగడుగునా ఆత్మీయత, మహిళల నుంచి అపూర్వ ఆదరణ!.

కుందుర్పి నవంబర్ 2 మనం న్యూస్; మండలంలోని జంబుగుంపల గ్రామంలో సోమవారం తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం పసుపు సైన్యం జనసంద్రమై హోరెత్తింది. గ్రామ వీధులన్నీ పసుపుమయమయ్యాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీగా తరలిరావడంతో ప్రచార కార్యక్రమం ఉత్సాహభరితంగా ముందుకు సాగింది. ప్రతి అడుగులోనూ ఉత్సాహం, ప్రతి మలుపులోనూ ప్రజల ఆదరణ, ప్రతి నినాదంలోనూ విజయోత్సాహం కనిపించింది. కార్యకర్తల కేరింతలు, నాయకుల కదనోత్సాహంతో జంబుగుంపల గ్రామం టీడీపీ ప్రచార జోష్ తో మారుమోగింది. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆశీస్సులతోలి తెలుగుదేశం పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి ప్రభావతి మరియు ఎంపీటీసీ అభ్యర్థి సుజాతమ్మ లు విజయమే లక్ష్యంగా ప్రచార రథాన్ని దూసుకుపోనిస్తున్నారు. ఇంటింటికీ తిరుగుతూ తమ మ్యానిఫెస్టోను ప్రభుత్వం చేరవేసిన సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధిని వివరిస్తున్నారు. మహిళలు స్వచ్ఛందంగా బయటకు వచ్చి హారతులు పట్టి, మద్దతు తెలపడం విశేషం. యువత సైకిల్ ర్యాలీలతో హోరెత్తించారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో సైకిల్ గుర్తు విజయమే మన సంకల్పంని ప్రజల ఆశీర్వాదమే మన బలంని కార్యకర్తల కష్టమే మన విజయానికి పునాదిని పేర్కొన్నారు. జెడ్పిటిసి ప్రభావతి, ఎంపీటీసీ సుజాత లు వారి సైకిల్ గుర్తుకే మీ ఓటు వేసి వేయించి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు మహిళ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పరిగి గార్మెంట్స్ పరిశ్రమల్లో మహిళా ఉద్యోగులతో మంత్రి సవితమ్మ ముఖాముఖి

- మహిళల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట.
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి -మంత్రి సవిత.



పరిగి (మనం న్యూస్) నవంబరు 02: మహిళల సంక్షేమం, ఆర్థిక స్వావలంబన, ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవితమ్మ పేర్కొన్నారు.పెనుకొండ నియోజకవర్గంలోని పరిగి మండల కేంద్రంలో ఉన్న టెక్పోర్ట్ ఓవెర్సెస్,ఇండియన్ డిజైన్స్ ఎక్స్పోర్ట్ గార్మెంట్స్ పరిశ్రమలను మంత్రి సవితమ్మ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పరిశ్రమల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను కలిసి వారి యోగక్షేమాలు, పని పరిస్థితులు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళల సంక్షేమం, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. మహిళల జీవితాల్లో మరింత వెలుగులు నింపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిరంతరాయంగా కొనసాగాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి మద్దతు తెలపాలని మహిళా ఉద్యోగులకు మంత్రి సవితమ్మ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గార్మెంట్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

త్రిముఖ పోటీలో జెడ్పిటిసి పీఠం దక్కేదెవరికో?.

-టిడిపి, వైసిపి, కాంగ్రెస్ తరఫున అభ్యర్థులు బరిలో.
గ్రామాలలో హోరాహోరీగా ప్రచారాలు జోరు.
టిడిపి వర్సెస్ వైసిపి మధ్యనే ప్రధాన పోటీ.
ఈ నెల 5న పోలింగ్, 7న ఫలితాలు.



కుందుర్పి, నవంబర్ 2, మనం న్యూస్: కుందుర్పి జెడ్పిటిసి పీఠం కోసం త్రిముఖ పోటీ రసవత్తరంగా మారింది. జెడ్పిటిసి పీఠం మహిళా జనరల్ కు రిజర్వేషన్ ఖరారవడంతో మహిళా అభ్యర్థులు బరిలో నిలిచారు. మండలంలో 13 గ్రామ పంచాయతీలు, 15 ఎంపీటీసీ స్థానాలు కలవు. కుందుర్పి, మలైనూరు, ఎనుమలదొడ్డి గ్రామాల్లో రెండేసి ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. మండలంలో మొత్తం 44,460 మంది ఓటర్లు ఉన్నారు. గ్రామాల్లో ప్రచారం నువ్వా నేనా అన్న రీతిలో హోరాహోరీగా సాగుతోంది. టిడిపి, జనసేన, బిజెపి మిత్రపక్షాలు, వైసిపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారాలు, ఆత్మీయ సమావేశాలతో ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. ప్రచారానికి మూడు రోజులే గడువు ఉండటంతో అభ్యర్థులు దూసుకుపోతున్నారు.

బరిలో ఉన్న అభ్యర్థులు.

టిడిపి బలపర్చిన అభ్యర్థి: జి. ప్రభావతి (కెంచంపల్లి గ్రామం) – టిడిపి మండల అధ్యక్షుడు జి. ధనుంజయ మరదలు.

వైసిపి బలపర్చిన అభ్యర్థి: శ్రీదేవి (శీగలపల్లి వాసి) – మాజీ సర్పంచ్ ఎస్.కె. సుదర్శన్ రెడ్డి సతీమణి.

కాంగ్రెస్ అభ్యర్థి: కె. కళావతి (అపిలేపల్లి) – భర్త హనుమంతరాయుడు పోటీకి బలపరిచారు.

ప్రధాన పోటీ మాత్రం టిడిపి వర్సెస్ వైసిపి మధ్యనే ఉందని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. లిటిడిపి బలం: టిడిపి మండల అధ్యక్షుడు జి. ధనంజయ పార్టీ ఆవిర్భావం నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. జంబుగుంపుల సర్పంచ్ గా అనుభవం, విద్యావంతుడు, ప్రశ్నించే తత్వం ఆయన సొంతం. 2019లో జెడ్పిటిసిగా పోటీ చేసి ప్రచారం చేయకుండానే 12 వేలకు పైగా ఓట్లు సాధించిన ఘనత ఆయనది. మండలంలోని బోయ సామాజిక వర్గం ఓట్లు అధికంగా ఉండటం, కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే అభివృద్ధి పనులు తమ గెలుపుకు దోహదపడతాయని టిడిపి వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. అభ్యర్థి ప్రభావతి ఉన్నత విద్యావంతురాలు.

వైసిపి బలం: ఎస్.కె. సుదర్శన్ రెడ్డి మలయనూరు మాజీ సర్పంచ్ గా సమర్థవంతంగా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారు. వివాదరహితుడు, సౌమ్యుడు. వైసిపి ఆవిర్భావం నుంచి పార్టీకి విధేయుడిగా ఉన్నారు. బెస్తరపల్లి వాసి జి.కె. కృష్ణమూర్తి వంటి బడుగు బలహీన వర్గాల నాయకుల మద్దతు ఉంది. సూపర్ సిక్స్ హామీలు అమలులో కూటమి ప్రభుత్వం విఫలమైందని, జగనన్నతోనే సంక్షేమం సాధ్యమని వైసిపి ప్రచారం చేస్తోంది.

ఈ నెల 5న జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఓటర్లు తమ తీర్పును చాప కింద నీరులా ఉంచారు. అంతిమంగా గెలుపోటములు తేలాలంటే నవంబర్ 7న ఫలితాల వరకు ఓటరు దేవుళ్ళు వేచి చూడాల్సిందే.

గుంతకల్లు మున్సిపల్ చైర్మన్ పీఠం ఎవరిది? నేడే కౌంటింగ్... ఉత్కంఠలో అభ్యర్థులు!

గుంతకల్లు నవంబర్ 2 మనం న్యూస్ :
గుంతకల్లు పురపాలక ఎన్నికల సమరం ముగిసి కౌంటింగ్‌కు సర్వం సిద్ధం కావడంతో ఇప్పుడు అందరి దృష్టి 'గుంతకల్లు మున్సిపల్ చైర్మన్ పీఠం ఎవరికి దక్కుతుంది?' అనే ప్రశ్నపైనే నెలకొంది. 48 వార్డులతో పాటు చైర్‌పర్సన్ స్థానానికి జరిగిన ఓటింగ్ ఫలితాలు నేడు తేలనుండటంతో ప్రధాన పార్టీల నాయకులు, అభ్యర్థుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.పట్టణంలోని 144 పోలింగ్ స్టేషన్లలో పోలైన ఓట్ల లెక్కింపునకు సర్వేపల్లి రాధాకృష్ణ మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాట్లు పూర్తయ్యాయని మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి తెలిపారు. నేడు ఉదయం 8.00 గంటలకు 13 గదుల్లోని 60 టేబుళ్లపై 312 మంది సిబ్బంది, 13 మంది ఎలక్షన్ ఆఫీసర్ల పర్యవేక్షణలో కౌంటింగ్ ప్రారంభం కానుంది.కౌంటింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ దీ. శ్రీనివాసరావు తెలిపారు.కౌంటింగ్ కేంద్రంలోకి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు.పట్టణంలో 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ఫలితాల తర్వాత విజయోత్సవ ర్యాలీలు, డీజేలు, టపాసులు పేల్చడంపై పూర్తి నిషేధం విధించారు.

సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఓట్ల లెక్కింపు తుది దశకు చేరి విజేతలు ఎవరో తేలే వరకు గుంతకల్లు పట్టణంలో ఉత్కంఠ వాతావరణం కొనసాగనుంది.









ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలి: మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

ఓబులదేవరచెరువు: నవంబర్ 2 మనం న్యూస్: ఓబులదేవరచెరువు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి విస్తృతంగా పర్యటించి, పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన అల్లాపల్లి పంచాయతీని సందర్శించి స్థానిక ఎంపీటీసీ అభ్యర్థి ఎన్ ఉమాదేవి జడ్పీటీసీ అభ్యర్థి సిరియాల ప్రసాదు స్థానిక నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ విజయమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమవుతూ, పార్టీ బలాన్ని మరింత పెంచేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీ ఓటువేయండి - గ్రామ అభివృద్ధి బాటలు వేయండి

- ప్రచారంలో పాల్గొన్న టీడీపీ శ్రేణులు



తనకల్లు, నవంబర్02 మనంన్యూస్: తనకల్లు మండల పరిధిలోని మండ్లి పల్లి, గ్రామంలో సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా తనకల్లు 1. వ. ఎంపీటీసీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా డి. చంద్ర. పోటీ చేయుచున్నారు. అదేవిధంగా బాలసముద్రం పంచాయతీ ఎంపీటీసీ టీడీపీ అభ్యర్థి షేక్ జైతున్ బీ ని భారీ మెజారిటీతో గెలిపించాలని స్థానిక టీడీపీ నాయకులు నియోజకవర్గం అబ్సర్వర్ చెంచులయ్య నాయుడు మరియు బుగుడే గోవిందు, మండల కన్వీనర్ రెడ్డిశేఖర్ రెడ్డి, తదితరులు ప్రచారం నిర్వహించడం జరిగింది.ఆయన గెలుపు కోసం తెలుగుదేశం పార్టీ నాయకులు మండ్లిపల్లి కి చెందిన ఎస్వి సుబ్బారెడ్డి,కృష్ణారెడ్డి,దుగినేపల్లికి చెందిన శ్రీధర్ రెడ్డి, రమణారెడ్డి, తిరుపల్లి దామోదర్,ఫకీర్ సాబ్. జయ కుమార్. బాలకృష్ణ,గ్రామానికి చెందిన జె. చిన్న రమణ, ఓబులేసు,రమణ. రమేష్, వి. శ్రీనివాసులు. డి. నరసింహులు, చిరంజీవి. రాముడు,శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి జడ్పిటిసి ఎంపిటిసి అభ్యర్థులను ఆశీర్వదించండి

- వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు డాక్టర్ బత్తల హరిప్రసాద్



కదిరి అర్బన్ నవంబర్ 2 మనం న్యూస్: కదిరి రూరల్ మండలం వైసిపి జడ్పీటీసీ అభ్యర్థి వజ్ర భాస్కర్ రెడ్డి, కుమ్మరవాండ్లపల్లిఎంపిటిసి అభ్యర్థి ఎం శాంతమ్మలను తమ ఓటు వేసి వేయించి గెలిపించి ఆశీర్వదించాలనీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు , రాయదుర్గం నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ తెలిపారు. సోమవారం వైసిపి అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో భాగంగా కుమ్మరవాండ్లపల్లి నందు ఇంటింటికి వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలంటూ శ్రీ సత్య సాయి జిల్లా జడ్పీ చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వజ్ర భాస్కర్ రెడ్డితో కలిసి, డాక్టర్ బత్తల హరిప్రసాద్ ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బత్తల హరిప్రసాద్ జడ్పిటిసి అభ్యర్థి వజ్ర భాస్కర్ రెడ్డిలు మాట్లాడుతూ కదిరి నియోజకవర్గ పరిధిలోని కదిరి రూరల్ మండలం జడ్పిటిసి తో పాటు మండలంలోని అన్ని ఎంపిటిసి అభ్యర్థులను ప్రజలు తమ అమూల్యమైన ఓటును చాను గుర్తుపై వేసి వేయించి గెలిపించాలని వారు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీ సత్య సాయి జిల్లా జడ్పీ చైర్మన్ అభ్యర్థిగా ప్రకటించారని అందువల్ల కదిరి నియోజకవర్గం లోని జడ్పిటిసిలు ఎంపీటీసీలను వైసీపీ అందరూ కలిసికట్టుగా పనిచేసి వైసిపి అభ్యర్థులను గెలిపించాలని వారు తెలిపారు. సోమవారం కుమ్మరవాండ్లపల్లి నందు,వైసిపి జడ్పీ టీసీ అభ్యర్థితోపాటు. ఎంపీటీసీ అభ్యర్థి ఎం శాంతమ్మ కు, , మద్దతుగా జరగబోయే ఎన్నికలలో ఫ్యాను గుర్తుకు ఓటేసి వేయించి గెలిపించవలసిందిగా, ఆయనఅభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో మాజీ వైస్.ఎంపీపీలు బత్తల ఆదినారాయణ , ఆనంద నాయక్ వైసిపి జిల్లా సంయుక్త కార్యదర్శి లింగాల మధుసూదన్ రెడ్డి. మాజీ జెడ్పిటిసి కృష్ణా నాయక్. మండల కన్వీనర్ మణికంఠ నాయక్, ఎంపిటిసి. అభ్యర్థి వెంకటేష్ నాయక్ , గోవింద్, రాజు నాయక్, అది, అంజి, జ్యోతి, జ్యోతి కుమార్, నగేష్, తిరుపాలు నాయక్, శ్రీకాంత్, కిరణ్, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల విధులకు సిబ్బంది అప్రమత్తం..
4న ఉదయం 6 గంటలకే పంపిణీ కేంద్రాలకు చేరాలి

- పీఓలు, ఏపీఓలు, ఓపీఓలకు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశాలు
పోలింగ్ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దు..
అధికారులకు స్పష్టమైన సూచనలు



పుట్టపర్తి, నవంబర్ 2 మనం న్యూస్ : జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. ఎన్నికల విధులకు కేటాయించిన సిబ్బంది సమయ పాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. నవంబర్ 5న జరగనున్న పోలింగ్ నేపథ్యంలో ఈ నెల 4వ తేదీ ఉదయం 6 గంటలకల్లా ప్రిసైడింగ్ అధికారులు (పీఓలు), సహాయ ప్రిసైడింగ్ అధికారులు (ఏపీఓలు), ఇతర పోలింగ్ అధికారులు (ఓపీఓలు) తమకు కేటాయించిన సంబంధిత మండలాల ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాలకు చేరుకోవాలని స్పష్టం చేశారు.
సోమవారం ఉదయం జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బంది ముందుగానే అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల సామగ్రి పంపిణీ నుంచి పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రతి దశలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.
ఎన్నికల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి, పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

పరిటాల శ్రీరామ్ కు మద్దతుగా టిడిపి నాయకులు ప్రచారం

కదిరి నవంబర్ 2 మనం న్యూస్: కదిరి నియోజకవర్గం లోని నల్లచెరువు మండలం టిడిపి జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పరిటాల శ్రీరామ్ కు మద్దతుగా టిడిపి నాయకులు మళ్లచెరువు మండలంలోని ఇందుకూరుపల్లి, బంద్రేపల్లి, తవలం మర్రి, మద్దిమడుగు చెవిటివారిపల్లిలలో జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేయుచున్న పరిటాల శ్రీరామ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని అక్కడి ఓటర్లకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి, వేయించి అఖండ మెజార్టీతో గెలిపించి శ్రీ సత్య సాయి జిల్లా పరిషత్ చైర్మన్ గా నల్లచెరువు నుంచి అవకాశాన్ని కల్పించి మండల అభివృద్ధి నీ ఆకాంక్షించాలని టిడిపి నాయకులు తెలిపారు, మండలంలోని ముస్లిం మైనార్టీ సోదరులందరూ ఏకపక్షంగా పరిటాల శ్రీరామ్ కి మద్దతు ఇచ్చి వారి గెలుపుకు కృషి చేయాలని కోరడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీలోనే ముస్లిం మైనారిటీలకు అభివృద్ధి, సంక్షేమం జరిగిందని, అనేక సంక్షేమ ఫలాలు తెలుగుదేశం పార్టీ ద్వారా సాధ్యమని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వాన్ని యువ నాయకులు, నారా లోకేష్ ఆధ్వర్యంలో ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతుందని, ప్రజలందరూ తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ భర్త



తెలుగుదేశం పార్టీ నాయకులు కె ఎస్ బహావుద్దీన్, టిడిపి నాయకులు కాంట్రాక్టర్ కృష్ణమోహన్ నాయుడు, గంగా బోర్ వెల్స్ రఘు, పాలెం సుధాకర్, ఆది, మాజీ జెడ్పిటిసి అబ్దుల్ ఖాదర్ నాగభూషణ నాయుడు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అశ్వత్ నాయుడు, మండల కన్వీనర్ రాజశేఖర్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సిఐ ఇస్మాయిల్. కూనక పుల్లయ్య, మాజీ ఎంపీపీ రమణారెడ్డి, జయ చంద్రారెడ్డి, హరినాథ్ రెడ్డి, రామ్మోహన్ జనసేన నాయకులు గవ్వల శ్రీనివాసులు , బాబా తదితరులు పాల్గొన్నారు.

అనురాధమ్మ విజయంపై వైఎస్సార్సీపీ శ్రేణుల్లో ధీమా

నంబుల పూలకుంట నవంబర్2 మేజర్ న్యూస్: మండల కేంద్ర పరిధిలో ఎక్కడ చూసినా జడ్పీటీసీ ఎన్నికల చర్చే వినిపిస్తోంది. వైఎస్సార్సీపీ జడ్పీటీసీ అభ్యర్థి అనురాధమ్మకు ప్రజల్లో విశేష ఆదరణ లభిస్తోందని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. యువ నాయకుడు హరీష్ రెడ్డి తన బృందంతో గ్రామగ్రామాన విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆయనకు మహిళలు హారతులతో స్వాగతం పలుకుతుండగా, యువత ఉత్సాహంగా ప్రచారంలో భాగస్వాములవుతున్నారు. గత ప్రభుత్వంలో పేదలకు అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ వైఎస్సార్సీపీ కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు.
మండల కేంద్రంలోని హోటళ్లు, టీ స్టాళ్ల వద్ద సైతం ఇదే చర్చ. కార్యకర్తల కష్టం, యువ నాయకత్వం ప్రచార ఉత్సాహం చూస్తుంటే ఈసారి జడ్పీటీసీ ఎన్నికల్లో ఫ్యాను ప్రభావం గట్టిగానే ఉంటుందని వైఎస్సార్సీపీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

క్రమంగా వికసిస్తున్న కమలం

జడ్పీటీసీ, అభ్యర్థి కే శివమ్మ ఎన్నికల ప్రచారంలో
బీజేపీకి పెరుగుతున్న ఆదరణ

నంబుల పూలకుంట నవంబర్ 2 మనం న్యూస్: మండల కేంద్ర పరిధిలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఈసారి జడ్పీటీసీ స్థానంలో కమలం పార్టీకి అవకాశం దక్కుతుందన్న ఆశాభావం నాయకులు, కార్యకర్తల్లో వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా బిజెపి నాయకుడు రామ్మోహన్ మాట్లాడుతూకూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన పెరగడంతో గ్రామీణ ప్రాంతాల్లో కమలం పార్టీ వైపు ఓటర్ల మొగ్గు కనిపిస్తోందని పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. ప్రతి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్‌లో చేపట్టనున్న ప్రణాళికలను నాయకులు ఓటర్లకు వివరించి ఆకట్టుకుంటున్నారు. గ్రామాల సమస్యలను తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇస్తున్నారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ప్రచారం నిర్వహిస్తూ కమలం పార్టీ విజయానికి కృషి చేస్తున్నారు. రోజురోజుకూ ప్రచారానికి స్పందన పెరుగుతుండటంతో ఈసారి జడ్పీటీసీ స్థానంలో కమలం వికసిస్తుందన్న విశ్వాసం పార్టీ శ్రేణుల్లో బలపడుతోంది.



మున్సిపల్ కౌంటింగ్‌కు పటిష్ట పోలీసు బందోబస్తు

- ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద మూడంచెల భద్రత.. సీసీ కెమెరాలతో నిరంతర నిఘా

- విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులకు అనుమతి లేదు.. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

పుట్టపర్తి నవంబర్ 2 మనం న్యూస్: మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు శ్రీ సత్యసాయి జిల్లా పోలీసు యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టింది. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట భద్రతా చర్యలు అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. కౌంటింగ్ విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని, విధుల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని ఆదేశించారు.



కౌంటింగ్ కేంద్రాల్లోకి ప్రవేశించే సిబ్బంది, అభ్యర్థుల ఏజెంట్లకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేసి, క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించిన అనంతరమే అనుమతించనున్నట్లు ఎస్పీ స్పష్టం చేశారు. కౌంటింగ్ హాళ్లలోకి మొబైల్ ఫోన్లు, పెన్నులు, పేపర్లు తదితర నిషేధిత వస్తువులను తీసుకెళ్లేందుకు అనుమతి లేదన్నారు. స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాళ్ల పరిసరాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్న నేపథ్యంలో ఫలితాలు వెలువడిన అనంతరం విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు చేస్తే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా ముగిసేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ఏజెంట్లు, ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

కగ్గల్లు ఎంపీటీసీ సెగ్మెంట్‌లో దూసుకెళ్తున్న టీడీపీ అభ్యర్థి మంజునాథ్

- సైకిల్ గుర్తుకు ప్రజల నుంచి విశేష స్పందన.. ప్రచారానికి బ్రహ్మరథం

హిందూపురం (మనం న్యూస్) నవంబర్ 02: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హిందూపురం రూరల్ మండలం కగ్గల్లు ఎంపీటీసీ సెగ్మెంట్‌లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మంజునాథ్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గ్రామగ్రామాన ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలుస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. హిందూపురం రూరల్ మండలంలో తెలుగుదేశం పార్టీకి బలమైన పట్టున్న ప్రాంతంగా కగ్గల్లు పంచాయతీకి గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలో పూలకుంట మాజీ సర్పంచ్ మంజునాథ్ ఎంపీటీసీ అభ్యర్థిగా బరిలో నిలవడంతో టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన నిర్వహిస్తున్న ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది.



ఎన్నికల ప్రచారంలో భాగంగా మంజునాథ్ ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, రెండు చేతులు జోడించి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నాయకత్వంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తున్నారు.

మంజునాథ్ విద్యావంతుడు, యువకుడు, రాజకీయ అవగాహన కలిగిన నాయకుడిగా, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసే వ్యక్తిగా స్థానికంగా గుర్తింపు పొందారని టీడీపీ నాయకులు పేర్కొంటున్నారు. ఆయన ఎంపీటీసీగా విజయం సాధిస్తే రూరల్ మండల పరిషత్ అధ్యక్ష పదవిని చేపట్టే అవకాశం కూడా ఉందన్న ఆశాభావంతో పార్టీ శ్రేణులు ప్రచారాన్ని మరింత ఉధృతం చేస్తున్నాయి.



ఎన్నికల కోడ్ ఉల్లంఘన.. వైసీపీ అభ్యర్థికి పోలీసుల షాక్

- అనుమతులు లేకుండా ర్యాలీ.. ఆనంద్‌పై కేసు

ఎన్నికల వేళ నిబంధనల ఉల్లంఘన.. 20 మంది కార్యకర్తలతో బైక్ ర్యాలీ

- ర్యాలీకి అనుమతి ఏదీ?.. పోలీస్ స్టేషన్‌కు చేరిన వ్యవహారం!

గోరంట్ల నవంబర్ 2 మనం న్యూస్: ఎన్నికల వేళ ప్రచారం హద్దులు దాటితే చట్టం తన పని తాను చేసుకుపోతుంది. ప్రజాస్వామ్య పండుగలో నిబంధనలే కీలకం.. అనుమతులు లేకుండా ర్యాలీలు నిర్వహిస్తే చర్యలు తప్పవని పోలీసుల హెచ్చరికకు గోరంట్లలో తాజా ఘటన నిదర్శనంగా నిలిచింది.గోరంట్ల మండలం వడ్డిపల్లి గ్రామంలో నవంబర్ 1వ తేదీ ఉదయం సుమారు 9.30 గంటలకు రెడ్డిచెరువుపల్లి ఎంపీటీసీ స్థానానికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆనంద్ మరో 20 మంది కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించినట్లు స్థానిక సీఐ బోయ శేఖర్ తెలిపారు. ర్యాలీ నిర్వహించేందుకు ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకపోవడంతో పాటు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్లు పేర్కొన్నారు. పెనుకొండ సబ్ డివిజన్ పోలీస్ అధికారి జారీ చేసిన పోలీస్ చట్టం-1861లోని సెక్షన్ 30, 30(ఎ) నిబంధనలను, గోరంట్ల తహసీల్దార్ జారీ చేసిన భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) సెక్షన్ 163 ఉత్తర్వులను సైతం అతిక్రమించి ప్రజాశాంతికి భంగం కలిగించినట్లు తెలిపారు.ఈ ఘటనపై ఎన్నికల ప్రవర్తనా నియమావళి అధికారి, డిప్యూటీ ఎంపీడీవో ఈ. రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గోరంట్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ బోయ శేఖర్ వెల్లడించారు. ఎన్నికల సమయంలో అనుమతులు లేకుండా ర్యాలీలు, సమావేశాలు నిర్వహించవద్దని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

వైయస్సార్సీపి ఎన్నికల ప్రచారం

- ఫ్యాన్ గుర్తుకు ఓటేయండని ఓటర్లకు అభ్యర్థన

నార్పల: నవంబర్ 2 మనం న్యూస్ మండల పరిధిలోని దుర్గం, సిద్ధరాచర్ల, మాలవాండ్లపల్లి, కొట్టాల, గొల్లపల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ జడ్పీటీసీ అభ్యర్థి బి. శివానందరెడ్డిఎంపీటీసీ అభ్యర్థి చీమల లక్ష్మీదేవి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాకే రామాంజనేయులు, ముఖ్య నాయకులు,, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





- టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి గోళ్ల లక్ష్మీ ,వెంకటేశులుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం

- సైకిల్ గుర్తుకు ఓటేయాలని ఓటర్లకు అభ్యర్థన

కళ్యాణదుర్గం 02 నవంబర్ మనం న్యూస్ : శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు వర్లి గ్రామ పంచాయతీ పరిధిలో టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి గోళ్ల లక్ష్మీ వెంకటేశులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వర్లి గ్రామానికి చెందిన టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి సింధు అనిల్ చౌదరితో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలుస్తూ, కూటమి బలపరిచిన అభ్యర్థులకు మద్దతు తెలపాలని కోరారు. జడ్పీటీసీ అభ్యర్థి గోళ్ల లక్ష్మీ వెంకటేశులును గెలిపించడంతో పాటు, ఎంపీటీసీ అభ్యర్థి సింధు అనిల్ చౌదరికి మద్దతుగా సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచారంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

43 ఏళ్లుగా టీడీపీలోనే కొనసాగుతున్నా.. ఎంపీటీసీగా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా - అంజనరెడ్డి



హిందూపురం (మనం న్యూస్) నవంబర్ 02: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ సిద్ధాంతాలు, క్రమశిక్షణకు కట్టుబడి పనిచేస్తూ, పార్టీ ఆదేశాలకు అనుగుణంగా సేవలందిస్తున్నానని బేవినహళ్లి ఎంపీటీసీ టీడీపీ అభ్యర్థి అంజనరెడ్డి తెలిపారు. ఎంపీటీసీగా తనను గెలిపిస్తే గ్రామపంచాయతీని అభివృద్ధి బాటలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. సోమవారం తన స్వగృహంలో విలేకరులతో అంజనరెడ్డి మాట్లాడుతూ.. 1982లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన అనంతరం తొలిసారిగా పార్టీలో సభ్యత్వం తీసుకొని, 1983 నుంచి జరిగిన ప్రతి ఎన్నికలోనూ టీడీపీ ఏజెంట్‌గా కూర్చొని పార్టీ విజయానికి కృషి చేశానని తెలిపారు. అప్పటి నుంచి ఇప్పటివరకు పార్టీని వీడకుండా తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతూ పార్టీకి, గ్రామ ప్రజలకు సేవలందిస్తున్నానని పేర్కొన్నారు. తన 43 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో పార్టీ నియమ నిబంధనలు, ఆదేశాలు, సిద్ధాంతాలు, క్రమశిక్షణకు కట్టుబడి పనిచేశానని తెలిపారు. తన సేవలను గుర్తించిన పార్టీ నాయకత్వం ప్రస్తుతం ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించిందని సంతోషం వ్యక్తం చేశారు. బేవినహళ్లి పంచాయతీ ప్రజలు తనపై నమ్మకంతో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అంజనరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎంపీటీసీగా విజయం సాధిస్తే హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారంతో గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు తదితర మౌలిక వసతులు కల్పించడంతో పాటు పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని, తనకు ఒక్క అవకాశం ఇచ్చి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అంజనరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు.

జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులకు మద్దతుగా దూసుకెళ్తున్న వైసీపీ హోరు

కుందుర్పి నవంబర్ 2 మనం న్యూస్ : కుందుర్పిలో వైఎస్ఆర్సీపీ జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం ఎన్నికల హోరు ప్రచారం జోరుగా సాగేలా దూసుకెళ్లింది.తొలత స్థానిక రామ స్వామి ఆలయంలో జడ్పిటిసి అభ్యర్థి ఎస్కే సుదర్శన్ రెడ్డి సతీమణి శ్రీదేవి, ఎంపీటీసీ అభ్యర్థులు లక్ష్మీదేవి, లు ప్రత్యేక పూజలు చేసి ప్రచారం శ్రీకారం చుట్టారు. బడుగు బలహీన వర్గాల నేత జీకే కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. కుందుర్పి మండలంలోని ప్రధాన వీధుల గుండా వందలాది మంది కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అడుగడుగునా వైసీపీ శ్రేణులు, స్థానిక ప్రజలు బాణాసంచా కాల్చి, జై కొడుతూ ఘన స్వాగతం పలికారు. టపాసుల మోత, పూల వర్షంతో స్వాగతం: రాత్రి వేళ కుందుర్పి బజార్ లో కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. రోడ్లపై మతాబులు, చిచ్చుబుడ్లు వెలుగులతో కుందుర్పి గ్రామంతా పండుగ వాతావరణం నెలకొంది. వైసీపీ, వామపక్ష జెండాలతో హోరెత్తిన వీధులు: ప్రచార ర్యాలీలో వైఎస్ఆర్సీపీ నీలం-తెలుపు జెండాలు, సీపీఐ ఎర్ర జెండాలు చేతబూని కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. డప్పుల చప్పుళ్లతో యువత ఉత్సాహంగా నినాదాలు చేశారు. ప్రజల్లో మంచి స్పందన: జీపు పై నుండి అభ్యర్థులు ప్రజలకు అభివాదం చేస్తూ, తమకు ఫ్యాను గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రతి గ్రామంలో మహిళలు, రైతులు, యువత పెద్ద ఎత్తున తరలివచ్చి మద్దతు తెలిపారు.గెలుపుపై ధీమా వ్యక్తం చేసిన నేతలు: గతంలో చేసిన అభివృద్ధి పనులే తమను గెలిపిస్తాయని, జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో వైసీపీ జెండా ఎగురుతుందని జీకే కృష్ణ మూర్తి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నుంచి కార్యకర్తలు నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఉన్నతాధికారులతో కేంద్ర బృందం సమగ్ర సమీక్ష



- ఖరీఫ్ 2026 కరువు నష్టాలపై అనంతపురం జిల్లాలో ఇంటర్ మినిస్టీరియల్ కేంద్ర కరువు బృందం పర్యటన
- కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో ఫోటో ఎగ్జిబిషన్ పరిశీలన
- రాష్ట్రవ్యాప్త కరువు సహాయం కింద కేంద్రానికి రూ. 1,420 కోట్ల ప్రతిపాదనల వివరాలను నివేదించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ మనజీర్ జీలానీ సమూన్
- అనంతపురం జిల్లాకు 6 విభాగాల కింద రూ. 380 కోట్ల కేంద్ర సాయం కావాలని నివేదించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్
- క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం కేంద్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పిస్తాం: కేంద్ర బృందం లీడర్ చిన్మయ్ గోట్మారే

అనంతపురం, కలెక్టరేట్ నవంబర్ 02 మనం న్యూస్ : సూపర్ ఎల్ నినో ప్రభావంతో ఖరీఫ్ 2026 సీజన్‌లో ఏర్పడిన తీవ్ర వర్షాభావ పరిస్థితులు, పంట నష్టాలపై క్షేత్రస్థాయి అధ్యయనం చేసేందుకు ఇంటర్ మినిస్టీరియల్ కేంద్ర కరువు బృందం (ఐఎన్‌సిటి) సోమవారం అనంతపురం జిల్లాలో పర్యటించింది. కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి చిన్మయ్ గోట్మారే నేతృత్వంలోని ఇంటర్ మినిస్టీరియల్ కేంద్ర కరువు బృందం సభ్యులు ముందుగా కలెక్టరేట్ ప్రాంగణంలోని రెవెన్యూ భవన్‌లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించి, ఉమ్మడి అనంతపురం జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులను, ఎండిపోయిన పంటల దృశ్యాలను నిశితంగా పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కేంద్ర బృందం ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర బృందం లీడర్ చిన్మయ్ గోట్మారేతో పాటు రాష్ట్ర నోడల్ అధికారి మరియు వ్యవసాయ శాఖ డైరెక్టర్ మనజీర్ జీలానీ సమూన్, గోయి దొడ్డి డాక్టర్ కె.పొన్నుస్వామి, అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, కేంద్ర బృందం సభ్యులైన మహలనోబిస్ జాతీయ పంట అంచనా కేంద్రం (ఎంఎంసిఎఫ్‌సి) సహాయ సంచాలకులు ప్రభా కాంతి, గ్రామీణ శాఖ అండర్ సెక్రటరీ వినోద్ సమంత్, వ్యయ విభాగం డిప్యూటీ డైరెక్టర్ పంకజ్ పహాడియా, ఆంధ్రప్రదేశ్ పర్యవేక్షణ, మూల్యాంకన డైరెక్టరేట్ డైరెక్టర్ ఎన్.వి.సతీష్ సీమకుర్తి, జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, ఉద్యాన శాఖ డిడి ఉమాదేవి, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ చంద్, డ్వామా పీడీ శైలజ, సీపీఓ బాలాజీ నాయక్ తదితర జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర బృందం (ఐ యాం సిటీ) జాయింట్ సెక్రటరీ చిన్మయ్ గోట్మారే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులపై అధికారులు సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారని, ముసాయిదా వినతిపత్రం (డ్రాఫ్ట్ మెమోరాండం) తమకు ఇప్పటికే అందిందని తెలిపారు. కేంద్ర సహాయం కింద రాష్ట్రానికి అవసరమైన నిధుల వివరాలను డైరెక్టర్ వ్యవసాయ శాఖ వారు స్పష్టంగా వివరించారని, తాము స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తున్నామని చెప్పారు. క్షేత్ర పర్యటన ముగిసిన అనంతరం ఈ నెల 4వ తేదీన విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో తదుపరి చర్చలు జరుగుతాయని పేర్కొంటూ, కరవు తీవ్రతను సమగ్రంగా వివరించిన అధికారులందరికీ ధన్యవాదాలు తెలిపారు.అంతకుముందు రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు మనజీర్ జీలానీ సమూన్ ఆంధ్రప్రదేశ్‌లో కరవు పరిస్థితులపై కేంద్ర బృందానికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ, ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి నుంచే అత్యంత చురుగ్గా కరవు నివారణ చర్యలు చేపట్టిందని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి ప్రతి 15 రోజులకు ఒకసారి కరవుపై సమీక్షలు నిర్వహిస్తున్నారని, భారత ప్రభుత్వానికి దాదాపు రూ. 1,420 కోట్ల కేంద్ర సాయం కోరుతూ సమగ్ర వినతిపత్రం సమర్పించామని, ఇందులో అత్యధిక భాగం వ్యవసాయ రంగానికే ప్రతిపాదించామని పేర్కొన్నారు. సెప్టెంబర్ 1 నాటికి రాష్ట్ర సగటు వర్షపాతం లోటు మైనస్ 52 శాతంగా నమోదైందని, ఇది దేశ సగటు లోటు కంటే దాదాపు నాలుగు రెట్లు ఎక్కువని వివరించారు. ప్రకాశం (−70 శాతం), అన్నమయ్య (−76 శాతం) జిల్లాల్లో లోటు మరింత అధికంగా ఉందని, గ్రామ స్థాయిలో అన్ని శాఖల అధికారులు, నీటి వినియోగదారుల సంఘాలు, రైతు సంఘాలతో ఎల్ నినో నివారణ కమిటీలు ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ (పీఎండ్స్) అమలు చేస్తున్నామని, ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీని 21 వేల క్వింటాళ్ల నుంచి దాదాపు 2 లక్షల క్వింటాళ్లకు పెంచామని, ప్రత్యేక కంట్రోల్ రూమ్, కమాండ్ ఁ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని వివరించారు. మనుషుల తాగునీటికి మొదటి ప్రాధాన్యం, పశువుల తాగునీటికి రెండో ప్రాధాన్యం, వ్యవసాయం మరియు ఉద్యాన పంటల రక్షణకు మూడో ప్రాధాన్యతనిస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. శాటిలైట్ చిత్రాలు, ఎన్‌డీవీఐ సూచీల ద్వారా పంటల ఒత్తిడిని ఎరువు, పసుపు, ఆకుపచ్చ రంగుల్లో మ్యాపింగ్ చేశామని, కేంద్ర నిబంధనల ప్రకారం రాష్ట్రంలో 410 మండలాలకు ప్రతిపాదనలు రాగా 388 మండలాలను కరవు మండలాలుగా (283 తీవ్ర, 105 మోస్తరు) ప్రకటించామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 11.2 లక్షల హెక్టార్లలో సుమారు 14 లక్షల మంది రైతులు నష్టపోయారని, విపత్తు ప్రతిస్పందన నిధుల (ఎన్‌డిఆర్ఎఫ్) నిబంధనల ప్రకారం వ్యవసాయంతో పాటు ఉద్యాన పంటలకు దాదాపు రూ. 46 కోట్లు, పశు సంవర్ధక శాఖకు రూ. 110 కోట్లు, తాగునీటి సరఫరా నిధులను మంజూరు చేసి రాష్ట్రాన్ని ఆదుకోవాలని కోరారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలోని కరువు పరిస్థితులను కేంద్ర బృందానికి నివేదించారు. అనంతపురం జిల్లాలోని 32 మండలాలకు గాను 30 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించారని, అక్టోబర్ 31 నాటికి సంచిత వర్షపాతం లోటు సుమారు మైనస్ 42 శాతంగా నమోదైందని తెలిపారు. దాదాపు 2.29 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో పంటలు దెబ్బతిన్నాయని, సుమారు 38,000 మెట్రిక్ టన్నుల మేత కొరత ఉందని చెప్పారు. జిల్లా తరపున 6 ప్రధాన విభాగాల కింద దాదాపు రూ. 380 కోట్ల కేంద్ర సాయాన్ని కోరుతున్నట్లు కలెక్టర్ వివరించారు. ఇందులో వ్యవసాయ దిగుబడి నష్టం, వేరుశనగ, ప్రత్యామ్నాయ పంటలకు సంబంధించి సుమారు రూ. 280 కోట్లు, ఉపాధి హామీ కింద ఇప్పటికే 125 పనిదినాలు పూర్తి చేసుకున్న 39,000 మంది కూలీలకు అదనపు పనిదినాలు కల్పించేందుకు రూ. 61 కోట్లు, పశు గ్రాసం మరియు అనుబంధ అవసరాలకు రూ. 24 కోట్లు, తాగునీటి ఎద్దడి నివారణకు రూ. 15 కోట్లు, 5 మున్సిపాలిటీలలో తాగునీటి సరఫరా పెంపునకు రూ. 1.75 కోట్లు ప్రతిపాదించినట్లు నివేదించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, వ్యవసాయ, ఉద్యాన శాఖ, పశు సంవర్ధక శాఖ అధికారులు పలు కీలక అంశాలను కేంద్ర బృందానికి వివరించారు. జిల్లాలో బోరుబావులు అధికంగా ఉండటం వల్ల భూగర్భ జలాల తోడివేతను నియంత్రించడం కష్టంగా మారిందని, హెచ్‌ఎల్‌సి మరియు హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ నీటిని రిజర్వాయర్లు నింపడానికే తొలి ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. కర్ణాటక సరిహద్దు వైపున ఉన్న ప్రాంతాల్లో ఆరుతడి పంటలనే అనుమతించారని, వరి సాగు చేయవద్దని రైతులకు అవగాహన కల్పించామన్నారు. గత రెండేళ్లలో 41 వేల హెక్టార్లలో సూక్ష్మ సేద్యం అమలు చేసి జిల్లా దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని వివరించారు. బత్తాయి, మామిడి, దానిమ్మ వంటి దీర్ఘకాలిక ఉద్యాన తోటలు ఎండిపోతుండటంపై చర్చించగా, ఎండిన తోటలకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడంతో పాటు ఏరియా ఎక్స్‌పాన్షన్ కింద ఆదుకోవాలని అధికారులు కోరారు. సమీపంలోని చెరువులు ఎండిపోవడంతో రైతులు సొంతంగా 15--20 కిలోమీటర్ల దూరం నుంచి ట్యాంకర్ల ద్వారా తోటలకు నీటిని తరలించుకుంటున్నారని తెలిపారు. రాయితీపై నేపియర్ గ్రాస్ పంపిణీ, పీఎండీఎస్ విధానంలో బహుళ విత్తనాల మొలకల ద్వారా పశుగ్రాసం సమకూరుస్తున్నట్లు వివరించారు. వర్షాభావం వల్ల జూలై మధ్యలో అరకొర వర్షాలతో సాధారణ విస్తీర్ణంలో 60 శాతం మాత్రమే విత్తనాలు పడ్డాయని, మిగిలిన 40 శాతం విస్తీర్ణంలో ప్రత్యామ్నాయ ఆరుతడి విత్తనాలు పంపిణీ చేశామని, పంటల మార్పిడి వల్ల ఎదురయ్యే బీమా (పీఎంఫబయ్ / ర్వబిసిస్) క్లెయిమ్‌ల విషయంలో రైతులకు నష్టం కలగకుండా తగిన తోడ్పాటు అందించాలని జిల్లా యంత్రాంగం కేంద్ర బృందాన్ని కోరింది.సమీక్ష అనంతరం కేంద్ర కరువు బృందం పలు వివరాలు అడిగి తెలుసుకుని క్షేత్రస్థాయి పర్యటనకు బయలుదేరి వెళ్లింది.

రాష్ట్రంలో పదివేల ఎకరాల్లో ఔషధ మొక్కల సాగుకు కృషి

- ఏపీఎంఏపి బోర్డు సీఈవో ఆవుల చంద్రశేఖర్ వెల్లడి
- అనంత, సత్యసాయి జిల్లాల కలెక్టర్లతో సమీక్షా సమావేశం

అనంతపురం, కలెక్టరేట్ పుట్టపర్తి, నవంబర్ 02 మనం న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో 10 వేల ఎకరాల్లో ఔషధ మొక్కల సాగుకు కృషి సాగిస్తున్నట్లు ఏపీ ఔషధ, సుగంధ మొక్కల బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి (సిఈవో) ఆవుల చంద్రశేఖర్ వెల్లడించారు. ఇందుకోసం అనంతపురము, శ్రీ సత్యసాయి, కర్నూలు జిల్లాలను మొదటి క్లస్టర్ గా, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, అనకాపల్లి జిల్లాలను రెండో క్లస్టర్ గా రూపొందించమన్నారు. ఔషధ మొక్కల సాగుకు భూముల ఎంపిక, నీటి లభ్యత తదితర అంశాలను పరిశీలించేందుకు సోమవారం అనంతపురము, శ్రీ సత్యసాయి జిల్లాల్లో సీఈవో పర్యటించారు. అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఛాంబర్ లో ఉదయం నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తి లోని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సాయంత్రం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తో పాటు, జిల్లా అటవీశాఖ అధికారి చక్రపాణి డివిజనల్ అటవీశాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కృష్ణయ్య, జిల్లా ఉద్యాన శాఖ ఉపసంచాలకులు కే జయకుమార్ బాబు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ ప్రసాద్, జిల్లా సిరికల్చర్ సంయుక్త సంచాలకులు శోభారాణి తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో ఔషధ మొక్కల పెంపుకోసం అనువైన భూములను గుర్తించాలని ఆయా కలెక్టర్లు సంబంధిత అధికారులకు సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని కోరారు. శ్రీ సత్యసాయి జిల్లాలో మూడువేల ఎకరాలు, అనంతపురం జిల్లాలో మూడున్నర వేల ఎకరాలు సిద్ధం చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఏపీఎంఏపి బోర్డు సీఈవో ఆవుల చంద్రశేఖర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ పథకాలను సమన్వయం చేసుకుని రాష్ట్రంలో ఔషధ మొక్కల సాగు విస్తీర్ణం పెంచడానికి కృషి సాగిస్తున్నామన్నారు. ప్రధానంగా అశ్వగంధ, సిందొర, తులసి, ఉసిరి, మునగ, పిప్పల్లు, శతవరి, గంధపు చెక్క, అర్జున చెట్టు, నన్నారి వంటి మొక్కల సాగును ప్రోత్సహిస్తున్నామన్నారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శి వీరపాండ్యన్, జాయింట్ సెక్రటరీ, ఆయుష్ డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ ఆదేశాల మేరకు, విస్తృత పర్యటన, లోతైన అధ్యయనం చేస్తున్నామన్నారు. మొక్కల సాగుతో పాటు మార్కెటింగ్, విలువ ఆధారిత సేవలను సమన్వయం చేస్తున్నామన్నారు. అలాగే విద్యార్థుల్లో పౌష్టికాహార లోపం తలెత్తకుండా ప్రభుత్వాలు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాయని ఆవుల చంద్రశేఖర్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పోషణ్ వాటిక కార్యక్రమం మంచి ఫలితాలను అందిస్తోందన్నారు. వంటిల్లు మొదలు అంగన్వాడీ కేంద్రాలు, విద్యాలయాల ప్రాంగణాల్లో ఔషధ మొక్కల వినియోగంతో మరింత మెరుగైన ఆరోగ్యం సాధ్యమన్నారు. ఔషధ మొక్కలు, సుగంధద్రవ్యాల గురించి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యాలయాల ప్రాంగణాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఇళ్లవద్ద సేంద్రియపద్ధతిలో పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, ఔషధ మొక్కలను పెంచే ఒక చిన్నతోట ఎంతో మార్పును తీసుకొస్తున్నదన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా అటవీశాఖాధికారిగా పనిచేసిన తనకు ఈ ప్రాంతం ఎప్పటికీ గుర్తుంటుందన్నారు. పాఠశాలలు, కళాశాలల ప్రాంగణంలో పోషకాహార, ఔషధ మొక్కల పెంపకానికి నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా, సమగ్ర వికాసానికి ప్రభుత్వం తోడ్పడుతోందని సిఈఓ ఆవుల చంద్రశేఖర్ ప్రశంసించారు. విద్యాలయాలు, అంగన్వాడీల ప్రాంగణాల్లో పోషణ్ వాటిక ద్వారా తాజా పోషకాహారం, స్థానికంగా పండించిన తాజా, రసాయన రహిత (ఆర్గానిక్) కూరగాయలు, పండ్లు అందుబాటులో వుండేలా కృషి చేయాలన్నారు. మహిళలు, పిల్లల్లో విటమిన్లు, ఖనిజ లవణాల లోపాన్ని తగ్గించడానికి ఇది సహాయపడుతుందన్నారు.సేంద్రియ పద్ధతులతో, ప్రకృతి సిద్ధమైన ఎరువులతో, తక్కువ ఖర్చుతో కూడిన తోటపనిని ప్రోత్సహిస్తాయన్నారు. తాజా ఆహారం కోసం బయటి మార్కెట్‌పై ఆధారపడకుండా, స్థానిక సమాజాలను స్వయంసమృద్ధిగా మారుస్తాయన్నారు. ఔషధ మొక్కలు పెరిగి పోషణతో పాటు, ఆరోగ్యాన్ని పెంపొందించేలా, మూలికలైన తులసి, అలోవెరా, వంటివాటిని పెంచు తారన్నారు. ఈ చొరవ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో, ముఖ్యంగా గురుకుల పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహార భద్రతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. లండన్ మహానగరంలోని బ్రిటన్ పార్లమెంట్ హాల్ లో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారి అంతర్జాతీయ అవార్డు అందుకున్న సిఈవో ఆవుల చంద్రశేఖర్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.